


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 02 | సంచిక 350 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | సోమవారం 28 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-

## కోహ్లీ, గిల్ సెంచరీల మోత..

### తొలి వన్డేలో టీమిండియా గ్రాండ్ విక్టరీ

- తొలి వన్డేలో వెస్టిండీస్‌పై భారత్ ఘన విజయం
- అజేయ సెంచరీతో కదం తొక్కిన విరాట్ కోహ్లీ
- కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుత శతకం
- వన్డేల్లో 15,000 పరుగులు పూర్తి చేసిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ
- వెస్టిండీస్ బ్యాటర్ జస్టిన్ గ్రీవ్స్ సెంచరీ వృథా

2



## మేడారం మినీ జాతర 2027 : తేదీలు ఖరారు!

- ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు నాలుగు రోజుల పాటు సమ్మక్క-సారలమ్మ ఉత్సవాలు.
- ఫిబ్రవరి 17న సారలమ్మ, 18న సమ్మక్క గద్దెలపైకి రాక.
- ఫిబ్రవరి 19న భక్తుల మొక్కులు, 20న సంప్రదాయ ముగింపు వేడుకలు.
- భారీగా తరలిరానున్న భక్తుల కోసం పకడ్బందీ ఏర్పాట్లకు అధికారుల కసరత్తు.

2



## సిరిసిల్ల వెళుతున్న రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ.. ప్రశ్నల వర్షం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనకు ముందు కేటీఆర్ బహిరంగ లేఖ
- 8 వేల ఎకరాల భూమి ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- నేతన్నల బకాయిలు చెల్లించి, నిలిచిన పథకాలు పునరుద్ధరించాలని ప్రశ్న
- రైతు బంధు, రుణమాఫీ హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని కోరిన కేటీఆర్
- కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు తేదీలను ప్రకటించాలని నిలదీత



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దాదాపు మూడేళ్ల తర్వాత తొలిసారిగా సిరిసిల్ల నియోజకవర్గానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నల తో స్వాగతం పలికారు. కేవలం రాజకీయ విమర్శలు, వ్యక్తిగత దూషణలకు పరిమితం కాకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు, ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ సుదీర్ఘమైన బహిరంగ లేఖను విడుదల చేశారు.

2

# ULC భూముల క్రమబద్ధీకరణకు సర్కార్ గ్రీన్ సిగ్నల్..!

**దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ULC దరఖాస్తుల పరిష్కారానికి మెమో నెం. 48062 జారీ**

**GO 455, 456, 747, 92 కింద అర్హత కలిగిన కేసులన్నింటికీ సత్వర మోక్షం.**

**22-A జాబితాలోని అనుమతి ఉన్న ప్లాట్లు, ఇళ్ల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం.**

**పెండింగ్ భూ సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తామన్న మంత్రి పొంగులేటి.**

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు భూముల చుట్టూ తిరుగుతున్నాయి. పెండింగ్ భూ సమస్యల పైన ప్రభుత్వం ఫోకస్ చేసింది. ఈ మధ్య కాలంలో 22ఏ భూముల వ్యవహారంలో రిలీఫ్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా.. ఇప్పుడు ULC పెండింగ్ దరఖాస్తుల పైనా స్పష్టత ఇచ్చింది. దశాబ్దాల కాలంగా పెండింగ్ లో ఉన్న భూముల సమస్యల పరిష్కారం దిశగా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం భూముల వివాదాల పై కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ULC పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉన్న కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని ఆదేశించింది. ప్రజల భూ సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ULC) దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. GO 455, 456, 747, 92 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి.. అర్హత ఉన్న కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఇందుకోసం Memo No.48062 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. 2016లోనే దీనికి సంబంధించిన GO జారీ చేసినప్పటికీ గత ప్రభుత్వం దానిని అమలు చేయలేదని పేర్కొన్నారు...



2

## చిట్టీల పేరుతో మోసం..

### రూ. 10 కోట్లతో పరారైన ప్రభుత్వ టీచర్

- సూర్యాపేట జిల్లాలో ఘటన
- కుటుంబంలో కలిసి పరారు కావడంతో వెలుగులోకి
- 12 గ్రామాల ప్రజలు, బంధువుల నుంచి భారీగా డబ్బు సేకరణ
- పక్కా ప్లాన్‌తో భూములు అమ్మి, హైదరాబాద్‌లో డ్రామా ఆడి పరారీ



2

## శంషాబాద్ వద్ద హైవేపై కాలిబూడిదైన కారు..

### సురక్షితంగా బయటపడ్డ డ్రైవర్

- హైదరాబాద్-బెంగళూరు హైవేపై కారులో చెలరేగిన మంటలు
- అప్రమత్తమై వాహనం నుంచి బయటకు వచ్చిన డ్రైవర్
- చూస్తుండగానే పూర్తిగా కాలిబూడిదైన కారు
- షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని పోలీసుల అనుమానం
- ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేసిన ఫైర్ సిబ్బంది






## ప్రీపెయిడ్ మొబైల్ యూజర్లకు శుభవార్త..

### 30 రోజుల ప్లాన్ తప్పనిసరిగా అందించాలన్న ట్రాయ్

- ప్రీపెయిడ్ మొబైల్ వినియోగదారులకు అందుబాటులో ఇకపై 30 రోజుల ప్లాన్
- ఏడాదికి 13 సార్లు కాకుండా 12 సార్లు రీఛార్జ్
- డేటా లేకుండా కేవలం వాయిస్, ఎస్ఎంఎస్ ప్యాక్‌లు కూడా తప్పనిసరి
- ప్రతి నెలా ఒకే తేదీన రెన్యూవల్ చేసుకునేలా ప్రత్యేక ప్లాన్



**నేటి శుభోదయ, డెస్క్ :** దేశవ్యాప్తంగా ఉన్న ప్రీపెయిడ్ మొబైల్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) భారీ ఊరట కల్పించాయి. ఇకపై టెలికాం కంపెనీలు తప్పనిసరిగా 30 రోజుల వ్యాలిడిటీతో రీఛార్జ్ ప్లాన్‌లను అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాయి. అంతేకాకుండా, డేటా అవసరం లేని వారి కోసం కేవలం వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లతో కూడిన ప్లాన్‌లను కూడా అందుబాటులో ఉంచాలని నిర్దేశించాయి. ఈ మేరకు "టెలికాం కన్స్యూమర్ ప్రొటెక్షన్ (పదమూడవ సవరణ) రెగ్యులేషన్స్, 2026"ను విడుదల చేశాయి. ఈ కొత్త నిబంధనల ప్రకారం, ప్రస్తుతం చాలా కంపెనీలు అందిస్తున్న 28 రోజుల ప్లాన్‌ల కారణంగా వినియోగదారులు ఏడాదికి 13 సార్లు రీఛార్జ్ చేసుకోవాల్సి వస్తోంది. తాజా ఆదేశాలతో ఇకపై 30 రోజుల ప్లాన్ తప్పనిసరి కావడంతో, ఏడాదికి 12 రీఛార్జ్‌లు సరిపోతాయి. వినియోగదారులకు మరింత సౌలభ్యం కల్పించేందుకు, ప్రతి నెలా ఒకే తేదీన రెన్యూవల్ అయ్యేలా ....

2

# చిట్టీల పేరుతో మోసం..

## రూ. 10 కోట్లతో పరారైన ప్రభుత్వ టీచర్

**మొదటిపేజీ తరువాయి..** చిట్టీల పేరుతో ప్రజల నుంచి రూ.10 కోట్లకు పైగా వసూలు చేసిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కుటుంబం కలిసి పరారైన ఘటన సూర్యాపేట జిల్లాలో కలకలం రేపింది. బాధితులు శనివారం జిల్లా ఎస్పీ నరసింహను కలిసి ఫిర్యాదు చేయడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. చివ్వెంల మండలం ఏనేగండి తండాకు చెందిన ఓ వ్యక్తి, ఆత్మకూర్ (ఎస్) మండలం శెట్టిగూడెం పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్నాడు. సూర్యాపేటలోని విద్యానగర్‌లో అద్దె ఇంట్లో నివసిస్తూ, ఆరేళ్లుగా చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. తన సొంత తండాతో పాటు చుట్టుపక్కల 12 గ్రామాల ప్రజలు, బంధువులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల వద్ద నమ్మకంగా ఉంటూ డబ్బులు కట్టించుకున్నాడు. ఒక్కొక్కరి నుంచి రూ.లక్ష నుంచి రూ.1.30 కోట్ల వరకు వసూలు చేశాడు. కొందరికి ప్రామిసరీ నోట్లు రాసి ఇవ్వగా, మరికొందరికి నెలవారీగా అధిక లాభాలు ఇస్తానని నమ్మించాడు. ఇలా రూ.10 కోట్లకు పైగా సమీకరించాడు. అయితే, ఏడాదిగా డబ్బులు తిరిగి చెల్లించాలని బాధితులు ఒత్తిడి చేస్తుండటంతో వాయిదాలు వేస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలోనే, పరారయ్యేందుకు పక్కా ప్రణాళిక రచించాడు. తనకున్న 4 ఎకరాల భూమిలో ఎక్కువ భాగాన్ని ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించి, తన పేరిట కేవలం 13 గుంటలు మాత్రమే ఉంచుకున్నాడు. సుమారు పది రోజుల క్రితం, హైదరాబాద్‌లో ఓ ముఖ్యమైన వ్యక్తిని కలవాలని చెప్పి ఇద్దరు గ్రామస్థులను తనతో తీసుకెళ్లాడు. అక్కడ ఓ హోటల్‌లో కూర్చుని తాను అప్పుల్లో కూరుకుపోయానని చెప్పి, ఇప్పుడే వస్తానని చెప్పి వెళ్లిపోయాడు. ఆ తర్వాత తిరిగి రాకపోవడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు, సూర్యాపేట, తండాలోని అతడి ఇళ్లకు వెళ్లి చూడగా తాళాలు వేసి ఉన్నాయి. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు ఆ డబ్బును ఏం చేశాడనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

# శంషాబాద్ వద్ద హైవేపై కాలిబూడిదైన కారు..

## సురక్షితంగా బయటపడ్డ డ్రైవర్

**మొదటిపేజీ తరువాయి..** శంషాబాద్ సమీపంలో హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారిపై పెను ప్రమాదం తృటిలో తప్పింది. ప్రయాణిస్తున్న ఓ కారులో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రాణనష్టం జరగలేదు. అయితే, కారు మాత్రం పూర్తిగా కాలిబూడిదైంది. వివరాల్లోకి వెళితే, హైదరాబాద్ నుంచి బెంగళూరు వైపు వెళుతున్న కారులో శంషాబాద్ వద్దకు రాగానే ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఇంజిన్ భాగం నుంచి పొగలు రావడాన్ని డ్రైవర్ వెంటనే గమనించాడు. క్షణం కూడా ఆలస్యం చేయకుండా కారును రోడ్డు పక్కకు ఆపి, వాహనం నుంచి కిందకు దిగిపోయాడు. కొన్ని క్షణాల్లోనే మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడి కారును పూర్తిగా చుట్టుముట్టాయి. రహదారిపై వెళుతున్న ఇతర ప్రయాణికులు ఈ ఘటనను చూసి భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఆర్‌జీఐఏ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజన్‌తో మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. అయితే, వారు వచ్చేసరికే కారు పూర్తిగా దగ్ధమైంది. ఇంజిన్ వేడెక్కడం లేదా షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ అగ్నిప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడం వల్లే ప్రాణాలతో బయటపడ్డారని తెలిపారు. ఈ ఘటనతో జాతీయ రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

# కోహ్లీ, గిల్ సెంచరీల మోత..

## తొలి వన్డేలో టీమిండియా గ్రాండ్ విక్టరీ

**మొదటిపేజీ తరువాయి..** వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా అద్భుత విజయాన్ని అందుకుంది. పరుగుల వీరుడు విరాట్ కోహ్లీ (139 నాటౌట్), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (110) శతకాలతో చెలరేగడంతో 296 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ కేవలం 2 వికెట్లు కోల్పోయి 41.4 ఓవర్లలోనే ఛేదించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1–0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో కోహ్లీ అరుదైన మైలురాయిని అందుకోవడంతో పాటు, తన వన్డే కెరీర్‌లో 54వ శతకాన్ని నమోదు చేశాడు. తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 295 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ (62) శుభారంభం అందించగా, మరో ఓపెనర్ జస్టిన్ గ్రీవ్స్ (101) అద్భుత సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. ఆఖర్లో అమీర్ జంగూ (58 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌తో విండీస్‌కు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 40 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టగా, ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీశాడు. అనంతరం 296 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్‌కు రోహిత్ శర్మ (32) వేగవంతమైన ఆరంభం ఇచ్చాడు. అతను ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి విండీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 151 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పారు. గిల్ 108 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్సర్‌తో 110 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత కోహ్లీ తన విశ్వరూపం ప్రదర్శించాడు. కేవలం 88 బంతుల్లో 10 ఫోర్లు, 9 సిక్సర్లతో 139 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇరు జట్ల మధ్య రెండో వన్డే సెప్టెంబర్ 30న గౌహతిలో జరగనుంది.

**కోహ్లీ అరుదైన రికార్డు**

ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్‌లో 15,000 పరుగులు పూర్తి చేసిన రెండో భారత బ్యాటర్‌గా, ప్రపంచంలో రెండో ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. సచిన్ టెండూల్కర్ (18,426) మాత్రమే అతని కంటే ముందున్నాడు. అయితే, సచిన్ 377 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించగా, కోహ్లీ కేవలం 303 ఇన్నింగ్స్‌లలోనే ఈ మైలురాయిని అందుకొని అత్యంత వేగంగా 15,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా నిలిచాడు.

# మేడారం మినీ జాతర 2027 : తేదీలు ఖరారు!

**మొదటిపేజీ తరువాయి..**

మేడారం సమ్మక్క–సారలమ్మ మినీ జాతర 2027 తేదీలు అధికారికంగా విడుదలయ్యాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు నాలుగు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయని సమ్మక్క–సారలమ్మ పూజారుల సంఘం ప్రకటించింది. మహాజాతర లేని సంవత్సరంలో నిర్వహించే ఈ మినీ జాతరకు కూడా భక్తుల నుంచి మంచి స్పందన ఉంటుందని అంచనా వేస్తున్నారు. పూజారులు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం తొలి రోజు ఫిబ్రవరి 17న సారలమ్మను గద్దెపైకి తీసుకురానున్నారు. సంప్రదాయ పూజా కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. రెండో రోజు ఫిబ్రవరి 18న సమ్మక్కను గద్దెపైకి తీసుకురావడంతో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉంది. మూడో రోజు ఫిబ్రవరి 19న భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి ప్రత్యేకంగా అవకాశం కల్పించనున్నారు. నాలుగో రోజు ఫిబ్రవరి 20న సంప్రదాయ పద్ధతిలో జాతర ముగింపు కార్యక్రమాలు జరుగుతాయి. మేడారం జాతరకు ప్రత్యేకమైన సంప్రదాయం ఉంది. రెండేళ్లకోసారి మహాజాతర జరుగుతుంది. మహాజాతర లేని ఏడాదిలో మినీ జాతర నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. మహాజాతర సమయంలో రద్దీ కారణంగా మేడారం చేరుకోలేని భక్తులు, మొక్కులు తీర్చుకోలేకపోయినవారు ఈ మినీ జాతర సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుంటారు. సమ్మక్క–సారలమ్మలను ఆదివాసీ గిరిజన దైవాలుగా కొలుస్తారు. గద్దెలపైకి తీసుకురావడం, పూజా కార్యక్రమాలు అన్నీ గిరిజన సంప్రదాయాల ప్రకారమే జరుగుతాయి. మేడారం మహాజాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ నేపథ్యంలో మినీ జాతర కూడా తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల భక్తులను ఆకర్షిస్తుంది. తేదీలు ఖరారైన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించాల్సి ఉంటుంది. నాలుగు రోజుల పాటు భక్తుల రాకపోకలు పెరిగే అవకాశం ఉన్నందున తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, రవాణా, వాహనాల పార్కింగ్, భద్రత వంటి అంశాల్లో ముందస్తు ప్రణాళిక అవసరం. మేడారం పరిసరాల్లో ట్రాఫిక్ రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో వాహనాల రాకపోకలు, పార్కింగ్ విషయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని అధికారులు భావిస్తున్నారు. మినీ జాతర తేదీలు ప్రకటించిన వెంటనే భక్తుల్లో ఆసక్తి పెరిగింది. 2027 ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు జరిగే ఈ ఉత్సవాలకు తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలిరావచ్చని అంచనా. సమ్మక్క–సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలనుకునే వారు ఇప్పటికే ప్రణాళికలు వేసుకోవడం మొదలుపెట్టారు.

# సిరిసిల్ల వెళుతున్న రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ.. ప్రశ్నల వర్షం

**మొదటిపేజీ తరువాయి..**

**8 వేల ఎకరాల భూమిపై శ్వేతపత్రం ఏది?**

అసెంబ్లీలో సీఎం చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ, సిరిసిల్లలో బీఆర్‌ఎస్ నేతలు 8 వేల ఎకరాల భూమిని దోచుకున్నారని, అందులో 2,400 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పడం నిరాధారమని కేటీఆర్ అన్నారు. 2014 నుంచి 2023 వరకు జిల్లాలో కేవలం 1,272 ఎకరాల భూ పంపిణీ జరిగిందని, అందులో సిరిసిల్ల నియోజకవర్గంలో 204 ఎకరాలు మాత్రమేనని స్పష్టం చేశారు. "ఆ 8 వేల ఎకరాల భూమి ఎక్కడుంది? స్వాధీనం చేసుకున్న 2,400 ఎకరాలు ఏ మండలం, ఏ గ్రామం, ఏ సర్వే నంబర్‌లో ఉన్నాయి? ఆ వివరాలతో తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి. రుజువు చేయలేకపోతే సిరిసిల్ల ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**నేతన్నల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు?**

బీఆర్‌ఎస్ హయాంలో బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాంలు, ఇతర ప్రభుత్వ ఆర్డర్లతో నేతన్నలకు రూ.3,313 కోట్ల విలువైన పని కల్పించి, వారి ఆదాయాన్ని రూ.20 వేలకు పెంచామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పథకాన్ని నిలిపివేసి, ఇతర ఆర్డర్లను దళారులకు కట్టబెట్టి నేతన్నల ఉపాధిని దెబ్బతీసిందని ఆరోపించారు. "నేతన్నల బకాయిలు రూ.60 కోట్లు ఎప్పుడు చెల్లిస్తారు? నిలిపివేసిన 10% యార్న్ సబ్సిడీ, రూ.5 లక్షల నేతన్న బీమా ఎప్పుడు పునరుద్ధరిస్తారు? తేదీలు ప్రకటించాలి" అని ప్రశ్నించారు. వీవింగ్ పార్క్, అపరెల్ పార్క్ ప్రారంభించి కార్మికులను యజమానులుగా మార్చే ప్రణాళికలను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిలదీశారు.

**రైతన్నకు ఇచ్చిన మాట ఏమైంది?**

రైతుబంధును రూ.15 వేలకు పెంచుతామని, కౌలు రైతులకు కూడా ఇస్తామని హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. "ఎగ్గొట్టిన రైతుబంధు బకాయిలు, రూ.2 లక్షల రుణమాఫీ సంపూర్ణ అమలు, నిలిచిపోయిన రైతుబీమా పునరుద్ధరణ ఎప్పుడు చేస్తారు? స్పష్టమైన తేదీలు ప్రకటించాలి" అని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో రూ.1,604 కోట్లతో చేపట్టిన మల్కపేట రిజర్వాయర్ నుంచి అప్పర్ మానేరుకు నీటిని ఎప్పుడు తరలిస్తారో చెప్పాలన్నారు.

**అభివృద్ధి, విద్య, సంక్షేమంపై ప్రశ్నల వర్షం**

బీఆర్‌ఎస్ హయాంలో సిరిసిల్లను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చామని, రూ.400 కోట్లతో మంజూరైన జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కాలేజీకి నిధులు ఎందుకు విడుదల చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. రూ.1,564 కోట్లతో సిరిసిల్ల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.40 కోట్ల బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఆసరా పెన్షన్లను రూ.4 వేలకు ఎప్పుడు పెంచుతారని, 33 నెలలుగా మహిళలకు బాకీ ఉన్న రూ.82,500 మహాలక్ష్మి సాయం, కల్యాణలక్ష్మి తులం బంగారం హామీ ఏమైందని నిలదీశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థినులకు స్కూటీలు, ఆటో డ్రైవర్లకు రూ.12 వేల సాయం వంటి హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లను బీసీ–ఏలో చేర్చే హామీ, నిలిపివేసిన గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ, దళితబంధు, బీసీబంధు పథకాలను ఎప్పుడు పునరుద్ధరిస్తారో చెప్పాలని కోరారు. సిరిసిల్ల గడ్డపైకి వస్తున్న ముఖ్యమంత్రి, ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పాలని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు.

# ULC భూముల క్రమబద్ధీకరణకు సర్కార్ గ్రీన్ సిగ్నల్..!

**మొదటిపేజీ తరువాయి..**

**ప్రభుత్వం తాజా ఆదేశాలతో ....**

ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న అర్హత కలిగిన ULC కేసులను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా 22–A భూ సమస్యలను కూడా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇప్పటికే GO 118, GO 76లకు అనుగుణంగా కీలక ఉత్తర్వులు జారీ చేశామని, 22–A జాబితాలో ఉన్నప్పటికీ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి కల్పించినట్లు తెలిపారు. తాజాగా ULC పెండింగ్ దరఖాస్తులపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో భూ సమస్యల పరిష్కారానికి మరో ముందడుగు పడిందన్నారు. మిగిలిన 22–A సమస్యలను కూడా ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.

# ప్రీపెయిడ్ మొబైల్ యూజర్లకు శుభవార్త..

## 30 రోజుల ప్లాన్ తప్పనిసరిగా అందించాలన్న ట్రాయ్

**మొదటిపేజీ తరువాయి..**

**ప్రభుత్వం తాజా ఆదేశాలతో ....**

ఒక ప్రత్యేక ప్లాన్‌ను కూడా అందించాలని ట్రాయ్ టెలికాం సంస్థలను ఆదేశించింది. ఈ మార్పుల వెనుక రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా కీలక పాత్ర పోషించారు. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు తాను ఈ విషయాన్ని మార్చి 11న పార్లమెంటులో ప్రస్తావించినట్లు ఆయన తెలిపారు. వినియోగదారులకు సౌకర్యవంతమైన, సరసమైన ఆప్షన్లు ఇవ్వాలని కోరానని, తన విజ్ఞప్తిని మన్నించి ఈ సమస్యను పరిష్కరించినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ట్రాయ్‌కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో వాయిస్, ఎస్ఎంఎస్ ప్లాన్‌లపై నిబంధనలు తెచ్చినా, కంపెనీలు ఎక్కువ వ్యాలిడిటీ ఉన్న డేటా–బండిల్ ప్లాన్‌లనే ప్రోత్సహిస్తున్నాయని ట్రాయ్ గుర్తించింది. దీనివల్ల కేవలం వాయిస్ కాల్స్ కోసం మొబైల్ వాడే తక్కువ ఆదాయ వర్గాల వారు ఇబ్బంది పడుతున్నారని అభిప్రాయపడింది. వినియోగదారులకు వారి అవసరాలు, ఆర్థిక స్తోమతకు అనుగుణంగా రీఛార్జ్ చేసుకునే స్వేచ్ఛను కల్పించడమే ఈ కొత్త నిబంధనల లక్ష్యమని ట్రాయ్ స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో కోట్లాది మంది ప్రీపెయిడ్ వినియోగదారులకు ప్రయోజనం చేకూరనుంది.

# కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు






**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 111వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, మేనేజర్ జి. శ్రీనివాస్ రావు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది పుష్పాంజలి ఘటించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం, ప్రజా సేవలో ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మనం మారగలం - మనమే మార్చగలం

- **దోపిడీ రహిత సమాజ నిర్మాణమే కమ్యూనిస్ట్ కర్తవ్యం**
- **పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**




**ఖమ్మం, బోనకల్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** దోపిడీ, అణచివేత, పీడన, ప్రకృతి విధ్వంసం లేని వర్గరహిత సమాజం నిర్మించడమే కమ్యూనిస్ట్ కర్తవ్యమని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన మంచి కమ్యూనిస్ట్ ఎలా ఉండాలి? అనే అంశంపై పల్లా కొండలరావు ఉపన్యసించారు. సమాజంలో మార్పు అనివార్యంగా ఉంటుందని తెలిపారు. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిపై పోరాటం చేస్తాడన్నారు. ఈ సందర్భంగా చారిత్రక పరిణామ క్రమంలో నిర్దిష్ట దశలో మానవ సంబంధాల్లో వర్గాలు ఏర్పడి వర్గపోరాటాలు జరుగుతున్నాయన్నారు. ఉత్పత్తి క్రమంలో దోపిడీ జరగడానికి ఉత్పత్తి సాధనాలపై యాజమాన్యం ఎవరిది అనేది కీలకమైన అంశం అన్నారు. ఉత్పత్తి సాధనాలపై సమిష్టి హక్కు ఉంటే ప్రణాళికా బద్ధమైన సంపద సృష్టి, పంపిణీలో అసమానతలు లేకుండా అందరికీ పని అందరికీ విశ్రాంతి సాధ్యమేనన్నారు. ఇది సాధ్యం చేయాలంటే సుదీర్ఘ వర్గపోరాటానికి నాయకత్వం వహించే కమ్యూనిస్ట్ లు స్వయం సాధనతో మేధోశ్రమతో కమ్యూనిస్ట్ సిద్ధాంతాన్ని ఆకళింపు చేసుకుని దానిని మెళుకువగా కార్యాచరణలో అన్వేషించాలని తెలిపారు. అన్యవర్గ ధోరణులు వదిలించుకోవడానికి కమ్యూనిస్ట్ సిగ్గు పడాల్సిన పని లేదని అది నిత్య కర్తవ్యంగా పెట్టుకుని తాను మారుతూ ప్రజల్లో మార్పు కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. మనం మారగలం మనమే మార్చగలం అన్నది నమ్మకం కలగాలంటే మార్క్సిస్టు శాస్త్రీయ సిద్ధాంతాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకోవాలన్నారు. బూర్జువా విప్లవంలో విజయోన్మాదం తలకెక్కడం దోపిడీ కొత్త రూపంలో కొనసాగడం చూస్తుంటామని ఆ ధోరణులు చొరబడకుండా కమ్యూనిస్ట్ విప్లవం జయప్రదం అయిన తర్వాత కూడా సమిష్టి కృషి జరగాలన్నారు. వర్గపోరాటం, కమ్యూనిస్ట్ ప్రణాళిక, నిర్మాణంలపై సైద్ధాంతిక అవగాహన పెంచుకుని స్వయం సాధనతో రాటుదేలడమే మంచి కమ్యూనిస్ట్ లక్షణం అన్నారు. నిరంతర పోరాటంలో వ్యక్తిగత జీవితంలో, విప్లవోద్యమ భాగస్వామ్యంలో ఆచరణ ఆధారంగా తనను తాను మెరుగుపరచుకోవాలన్నారు. ఈ స్టడీ సర్కిల్ లో దొండపాటి నాగేశ్వరావు, కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, కూచిపూడి మురళి, దొండపాటి సత్యనారాయణ, కంసాని సూర్యప్రకాష్ రావు, గద్దె రామారావు, కొమ్మినేని సీతారాములు, రచ్చ శివ, చామర్తి వెంకటేశ్వర్లు, పొన్నం రామకృష్ణ, పొన్నం ఉపేందర్, కొండేటి అప్పారావు, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# 46వ డివిజన్‌లో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

- **పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం**
- **మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో లబ్ధిదారులకు రూ.79 వేల ఆర్థిక సహాయం**



**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** పేద, మధ్యతరగతి ప్రజలకు అనారోగ్య సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్) అండగా నిలుస్తుందని, ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ అన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం, మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ స్వయంగా దరఖాస్తులు చేయించి మంజూరు చేయించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను 46వ డివిజన్‌లోని లబ్ధిదారులకు వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు.

**ఇద్దరు లబ్ధిదారులకు రూ.79 వేల చెక్కులు**

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా , మాజీ మేయర్ పునుకొల్లు నీరజ , ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ లతో కలిసి మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.లబ్ధిదారులైన కేసోజు జితేందర్ కు రూ.60,000/-, మార్కపుడి సుజాత కు రూ.19,000/- , మొత్తంగా రూ.79,000/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

**అనారోగ్యంతో చికిత్స పొందిన వారికి ఆర్థిక చేయూత**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందుతోందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసుతో సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధిదారులకు చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు.అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న నేపథ్యంలో సీఎంఆర్ఎఫ్ ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఈ సహాయం ఒక భరోసాగా నిలుస్తుందని అన్నారు.

**46వ డివిజన్ ప్రజలకు నిరంతర సహకారం**

46వ డివిజన్ పరిధిలో అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా స్వయంగా దరఖాస్తులు చేయించి, వాటి మంజూరుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

**ఖమ్మం నగరంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో ఖమ్మం నగరంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓబీసీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు తొగరు భాస్కర్, కాటం కొమురయ్య, దయ్యాల నాగేశ్వరరావు, బాల్దే నాగేశ్వరరావు, కన్నం రమేష్, గోనెల రవి శంకర్, కాటం యాదయ్య, ఎమ్మె రామకృష్ణ, గోనెల లక్ష్మణ్, చల్లా రమేష్, వట్టికూటి వీర ప్రసాద్, తుపాకుల మధు, వెలిశాల వెంకటేశ్వర్లు (చెంచు), కేసోజు వీరాచారి, ఎరకనబోయిన వెంకటేశ్వర్లు, మహమ్మద్ మస్తాన్, బైరోజు సంతోష్, కర్రె వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి ఆదినారాయణ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం, మధిర, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా, మధిర పట్టణ వాస్తవ్యులు బీఆర్ఎస్ యువజన నాయకుడు తాళ్లూరి హరీష్ బాబు తాత కోటి ఆదినారాయణ మృతి చెందిన విషయం తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఫోన్‌లో హరీష్ బాబుతో పాటు ఆదినారాయణ కుమారులు, కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ఆదినారాయణ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# బమ్మిడి విమలమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జనరల్ సెక్రెటరీ బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ తల్లి బమ్మిడి విమలమ్మ దశ దిన కర్మ ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. తొలుత వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలాజీనాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గంగరాజు , డివిజన్ అధ్యక్షులు బండి నాగేశ్వరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిలారు వెంకట రమణ,కమతం రామకృష్ణ, రంగా జనార్ధన, మద్దినేని రమేష్, పంది రాజు గౌడ్ , ఉపేందర్, దుర్గ, నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహణ



**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** లకారం ట్యాంక్ బండ్ సమీపంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ, ఖమ్మం చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా ముఖ్య అతిథిగా హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మహ్మద్ ఖాదర్ బాబా మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఆయన, అనంతరం ప్రజా జీవితంలోకి ప్రవేశించి తెలంగాణ ప్రాంత ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ నుంచే తన వాణిని బలంగా వినిపించిన కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పదవులను సైతం త్యజించి ఉద్యమానికి అంకితమైన నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల హక్కులు, పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు. నిరాడంబర జీవనం, ప్రజాసేవ పట్ల అంకితభావం, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ వంటి అంశాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి జ్యోతి, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు.

# పర్యాటక రంగ అభివృద్ధి కి అందరూ కృషి చేయాలి

**ఖమ్మం, ఇల్లందు, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** దేశవిదేశాల చారిత్రక ప్రాధాన్యత గల వివిధ ప్రదేశాలను పర్యటించటం ద్వారా ఎంతో విజ్ఞానాభివృద్ధి కలుగుతుందని, ఈ రంగ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక విజ్ఞాన్ విద్యాసంస్థలో ఈ అంశంపై ఆదివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ 1980 నుండి ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా సెప్టెంబర్ 27 ఈ దినోత్సవం జరుపుకుంటున్నామని, దేశ విదేశాల్లో గల ప్రసిద్ధిచెందిన ప్రదేశాల పర్యటన అక్కడి నాగరికత, చారిత్రక ప్రాముఖ్యత, సామాజిక మరియు సాంస్కృతిక రంగాలను గురించి ఎంతో విలువైన సమాచారాన్ని ఇస్తుందని, ప్రజలు ముఖ్యంగా విద్యార్థుల జ్ఞాన సంపదకు పర్యటకరంగం ఎంతో ఉపకరిస్తుందని ఆయన తెలిపారు. ఈ పర్యటనలు ప్రపంచ ప్రజల మధ్య స్నేహాన్ని పెంచి , వసుధైక కుటుంబ భావనను పెంపొందింపజేస్తాయని, ఆయా ప్రభుత్వాలకు విదేశీమారక ద్రవ్యాన్ని సమకూర్చి వాటి ఆర్థికవ్యవస్థ బలోపేతం చేస్తాయని సూర్యనారాయణ పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యాలయం శిక్షకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాధర్నాకు సంపూర్ణ సంఘీభావం

**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** తెలంగాణ భావసార్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ జైత్నే పిలుపు మేరకు ఈనెల 28 న సోమవారం కర్నూలులో నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమానికి ఖమ్మం పట్టణ భావసార్ క్షత్రియ మండలి అధ్యక్షులు రాకొండే కృష్ణ , మందిర చైర్మన్ గుజ్జరు శ్రీనివాస రావు, కొంతమంది కార్యవర్గ సభ్యులు హాజరు కావాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. శ్రీశైలం పుణ్యక్షేత్రంలో భావసార్ క్షత్రియ సమాజానికి అవసరమైన స్థల సేకరణ కోసం చేపడుతున్న ఈ కార్యక్రమానికి ఖమ్మం పట్టణ భావసార్ క్షత్రియ మండలి తరపున సంపూర్ణ మద్దతు, సహాయ సహకారాలు సంఘీభావం తెలియజేశారు. మన సమాజ ప్రయోజనాలకు సంబంధించిన ఈ ముఖ్యమైన అంశములో ఐక్యత సమన్వయం, పరస్పర సహకారంతో ముందుకు సాగేందుకు మా మండలి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది అని తెలిపారు.

# కొత్తఎర్రబోయినపల్లి–లింగాల రహదారిని డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలి

- **గుంతలమయంగా మారిన కొత్త ఎర్రబోయినపల్లి–లింగాల రహదారి**
- **పెరుగుతున్న రాకపోకలకు అనుగుణంగా డబుల్ రోడ్డు నిర్మించాలి**



**ఖమ్మం, కల్లూరు, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** కొత్తఎర్రబోయినపల్లి–లింగాల ప్రధాన రహదారి ప్రస్తుతం గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో నిత్యం కార్లు, బైకులు, ఆటోలు, ఇతర వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సు సర్వీసు కూడా నడుస్తుండటంతో రాకపోకలు గణనీయంగా పెరిగాయి. ఏపీ ప్రాంతం నుంచి వచ్చే వాహనాలు కొత్త ఎర్రబోయినపల్లి మీదుగా లింగాల హైవేకు చేరుకుని ఖమ్మం వైపు ప్రయాణిస్తున్నాయి. దీంతో ఈ రహదారిపై ట్రాఫిక్ ఒత్తిడి రోజురోజుకూ పెరుగుతోంది.ప్రస్తుతం రహదారిపై ఏర్పడిన పెద్ద పెద్ద గుంతల కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వెళ్లే సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది.పెరుగుతున్న ట్రాఫిక్, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త ఎర్రబోయినపల్లి నుంచి లింగాల వరకు రహదారిని డబుల్ రోడ్డుగా విస్తరించి ఆధునికీకరించాల్సిన అవసరం ఉంది. ముందుగా రహదారిపై ఉన్న గుంతలను పూడ్చి, నాణ్యమైన మరమ్మతులు చేపట్టి, భవిష్యత్ రాకపోకలను దృష్టిలో ఉంచుకుని డబుల్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ కొత్త ఎర్రబోయినపల్లి–లింగాల రహదారిని త్వరితగతిన అభివృద్ధి చేయాలని, సంబంధిత అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉద్యోగుల ఆరోగ్య పథకం వెల్నెస్ సెంటర్ లో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- **ఖమ్మంలోని ఈహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్లో తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు**
- **సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 9 వరకు దరఖాస్తు ఫారంలు జారీ**
- **అక్టోబర్ 12 సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ**

**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈ హెచ్ ఎస్ ) వెల్నెస్ సెంటర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మంలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్లో ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ – 01 (OC–G), డెంటల్ డాక్టర్ – 02 (OC–G), ఫిజియోథెరపిస్ట్ – 02 (OC–G, BC–A–G) పోస్టులతో పాటు, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు – 01 (SC–G–II), నర్సింగ్ ఆఫీసర్ -03 (BC–A–G, OC–G, PwD–Visual), ఫార్మసిస్ట్ - 02 (OC–G, BC–A–G) పోస్టులను భర్తీ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు ఫారంను సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 9 వరకు పొంది, పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 12 సాయంత్రం 4.00 గంటలలోపు సమర్పించాలని సూచించారు.నియామక ప్రక్రియ నిర్దేశిత నిబంధనలు, అర్హతలు, రిజర్వేషన్, ఇతర నియమ నిబంధనలకు లోబడి, అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నియామకానికి సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు ఫారములు, నిబంధనలు, షరతుల కోసం www.gghkhammam.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసి యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా

- **ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మంత్రి పదవికి రాజీనామా చేసిన త్యాగశీలి**
- **ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**





**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో లకారం ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా పాల్గొని కొండా లక్ష్మణ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా మాట్లాడుతూ ప్రత్యేక తెలగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చేశారని, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని కష్టపడి అభివృద్ధి చేసుకొని వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. మాటలకు మాత్రమే పరిమితం కాకుండా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు మంత్రి పదవిని సైతం 1969 ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, అటువంటి మహనీయుల త్యాగాల ఫలితాలు నేటి తరానికి బంగారు బాటలు వేశాయన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక అభ్యున్నతి కొరకు కృషి చేసిన మహనీయుడని, ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని న్యాయవాదిగా పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోష కరమని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, ఆయన కీర్తిని, చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, బిసి సంఘ నాయకులు చిలకమర్రి శ్రీనివాస బాబు, జల్ల లక్ష్మీనారాయణ, పెండెం జనార్ధన్, కమర్థపు గోపాలరావు, బండారు శ్రీను , మల్కా సురేష్, పిల్లలమర్రి కొండలరావు, పులిపాటి సంపత్ కుమార్ , చందా వీరభద్రం, పెందోట సోమేశ్వర చారి, జొల్ల వెంకటేశ్వర్లు, లింగన బోయిన పుల్లారావు, బాసటి హనుమంతరావు కూరపాటి సతీష్, మసనం సీతా రాములు, వల్లపు సోమరాజు, కోమటి లింగమూర్తి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి మున్సిపాలిటీలో 6 వార్డుల్లో కలిపి సుమారు 3 కోట్ల రూపాయలు తో అభివృద్ధి పనులు

- **పనులను ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్**





**ఖమ్మం, కల్లూరు, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మున్సిపాలిటీలో -- 7 వ వార్డ్, 9 వార్డ్, 16 వ వార్డ్,19 వ వార్డ్, 20 వ వార్డ్, 23 వ వార్డ్ లో, సత్తుపల్లి మున్సిపాలిటీలో 7 వ వార్డ్ లో 50 లక్షలు రూపాయలు తో, 9 వ వార్డ్ లో 41 లక్షలు రూపాయలు తో, 16 వ వార్డ్ లో 40 లక్షలు రూపాయలు తో, 19 వ వార్డ్ లో 50 లక్షలు రూపాయలు తో,20 వ వార్డ్ లో 50 లక్షలు రూపాయలు తో, 23 వ వార్డ్ లో 50 లక్షలు రూపాయలు తో మొత్తం 6 వార్డ్ లు కలిపి సీసీ రోడ్లు, డ్రైనేజి నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా 3 కోట్లు రూపాయలు తో అభివృద్ధి పనులు ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్, మున్సిపల్ చైర్మన్ రోహన బేగం కమల్ పాషా. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్య మంత్రి భట్టి కి, మంత్రివర్యులు తుమ్మల కీ, పొంగులేటి కి ప్రజలు తరుపున ధన్యవాదములు తెలియజేసిన రాగమయి దయానంద్. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ నరసింహ,సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రోహన బేగం కమల్ పాషా,సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్,సీనియర్ నాయకులు బొంతు వేణు సుమలత,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్ విరివాడ అపర్ణ భూషణం, షరీఫ్, కర్నాటి విజయ్ కుమారి, దేవ జ్యోతి,తోట సుజాల రాణి,దేవి స్వీట్స్ శ్రీను, జగన్నాధం శ్రీను, శరత్, మట్టా ప్రసాద్, హకీమ్, పర్స రాము , పట్టణ కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు , సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ అధ్యక్షులు సందీప్ గౌడ్,ఎన్ ఎస్ యుఐ నాయకులు, ప్రజలు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆదివారం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ సూచనతో తెలంగాణ ఉద్యమ తొలి దశ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల



నాగరాజు, మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, ఉద్యమకారులు బిచ్చాల తిరుమల రావు, డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, కసాని నాగేశ్వరరావు, బంక మల్లయ్య, లింగన్న బోయిన సతీష్, పార్టీ నాయకులు సద్దాం, మహమ్మద్ రఫీ, చీకటి రాంబాబు, ఈదుల రాజేష్ , వీరబాబు, సత్తార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ నియంతృత్వ విదానాలే. బ్యాంక్ ఉద్యోగుల సమ్మె, కర్ణకుమార్

- దేశ వ్యాపిత బ్యాంక్ ఉద్యోగుల మూడు రోజుల సమ్మెకు బికేఎంయు సంపూర్ణ మద్దతు

**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** బ్యాంకుల వ్యవస్థను దివాళా తీయించే మోదీ అనాలోచిత విధానాలు బ్యాంక్ ఉద్యోగుల ప్రధానమైన సమస్యలను విస్మరించడం దేశ వ్యాపిత సమ్మెకు కారణమని బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దినేని కర్ణకుమార్ ఆరోపించారు.యునైటెడ్ ఫోరం బ్యాంక్ యూనియన్ (యుఎఫ్ బియు) జేఏసి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28 29 30 తేదీలలో బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, బ్యాంకుల ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని, బ్యాంకులలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి ఉద్యోగులపై ఉన్న భారాన్ని తగ్గించాలని, బోనస్ వ్యత్యాసాలను తీసివేయాలని, వారానికి ఐదు రోజులే పని దినాలుగా నిర్ణయించాలని, తదితర డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమ్మె చేయబోతున్న బ్యాంకు ఉద్యోగులకు వ్యవసాయ కార్మిక సంఘం(బికేఎంయు) సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని గిరి ప్రసాద్ భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల మీటింగ్ లో ఆయన తెలియజేశారు. మూడు రోజుల పాటు బ్యాంకు




ఉద్యోగులు సమ్మె చేస్తే ఖాతాదారులు వ్యాపారులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందనీ వెంటనే కేంద్రం క్యాబినెట్ సమావేశం ఏర్పరిచి బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు నేడు భారతదేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేయాలని మోడీ ఆలోచనలో భాగంగా బ్యాంకులను నిర్వీర్యం చేయాలనే కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తున్నదని ఇలాంటి కుట్లను తిప్పి కొట్టడానికి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడడానికి ప్రత్యక్ష ఉద్యమాలకు కూడా బికేఎంయు సిద్ధమవుతుందని ఆయన హెచ్చరించారు. మోదీ కార్పొరేట్ అనుకూల ప్రజలకు వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం వలనే దేశంలో ఆందోళనలు పెరిగాయని ఈ ఆందోళన లు తీవ్ర రూపం దాల్చబోతున్నాయి అని భవిష్యత్తులో మోడీ ప్రభుత్వం మార్పు తప్పదని మార్పు జరిగితేనే దేశ ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు, పగిడిపల్లి ఏసు, భానోత్ చీనా, పిట్టల రాంబాబు, బత్తిన సీతారాములు, మేళ్లచెరువు వీరబాబు, మదారు ఈశ్వరమ్మ, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల చోరీకి నిరసనగా నేడు కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ మహా ధర్నా

**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ఓట్ల చోరీ వ్యవహారంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తీసుకున్న వ్యవస్థ వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ, ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28 న (సోమవారం) ఉదయం 10.00 గంటలకు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నాగండ్ల దీపక్ చౌదరి లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశానుసారం, దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఈ ధర్నా చేపడుతున్నట్లు పేర్కొన్నారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ, అర్బన్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు,ప్రజాస్వామిక వాదులు,కార్యకర్తలు, అభిమానులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# ఖమ్మం హైదరాబాద్ రూట్ లో ప్రయాణించే ప్రయాణికులకు శుభవార్త

**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ఖమ్మం–హైదరాబాద్ మార్గంలో నాన్ స్టాప్ ఏసీ బస్సులకు ప్రయాణికుల నుంచి పెరుగుతున్న ఆదరణ, రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం నడుస్తున్న సర్వీసులకు అదనంగా మరిన్ని ట్రిప్పులను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. గతంలో 33 ట్రిప్పులు ఉండగా ఇప్పుడు 44 ట్రిప్పులకు పెంచడం జరిగింది. ఇట్టి సర్వీసులు ఖమ్మం నుండి ఎల్బీనగర్ చేరుకోవడానికి 3 గంటల సమయం పడుతుంది.

ఖమ్మం → MGBS నాన్‌స్టాప్ ఏసీ బస్సుల బయలుదేరు సమయాలు. 04:00, 04:20, 04:40, 05:00, 05:20, 05:40, 06:00, 06:30, 07:00, 07:30, 08:00, 08:30, 09:00, 09:30, 10:00, 10:30, 11:00, 11:30, 12:00, 12:30, 13:00, 13:30, 14:00, 14:30, 15:00, 15:30, 16:00, 16:30, 17:00, 17:30, 18:00, 18:30, 19:00, 19:30, 20:00, 20:30, 21:00, 21:20, 21:40, 22:00, 22:20, 22:40, 23:00, 23:30 గంటలకు.

MGBS → ఖమ్మం నాన్‌స్టాప్ ఏసీ బస్సుల బయలుదేరు సమయాలు 00:10, 01:00, 04:30, 05:00, 05:30, 06:00, 06:30, 07:00, 07:30, 08:00, 08:30, 09:00, 09:30, 10:00, 10:30, 11:00, 11:30, 12:00, 12:30, 13:00, 13:30, 14:00, 14:30, 15:00, 15:20, 15:40, 16:00, 16:20, 16:40, 17:00, 17:30, 18:00, 18:30, 19:00, 19:30, 20:00, 20:30, 21:00, 21:20, 21:40, 22:00, 22:30, 23:00, 23:30 గంటలకు.ముందస్తు రిజర్వేషన్ కొరకు www.tgsrtcbus.in website ద్వారా మీ టికెట్లను బుక్ చేసుకోగలరు. ఈ నాన్‌స్టాప్ ఏసీ బస్సుల ద్వారా ఖమ్మం–హైదరాబాద్ మధ్య ప్రయాణించే ప్రయాణికులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన, మెరుగైన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని ఖమ్మం డిపో మేనేజర్ శివ ప్రసాద్ తెలిపారు.

# ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలి : బి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు జి. రాంబాబు యాదవ్ డిమాండ్






**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్) నందు బి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి బి.ఆర్.టి.యు జిల్లా నాయకులు పాషా అధ్యక్షత వహించగా, తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల (ఆశా) సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. సంతోష, మాజీ నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు పాల్గొన్నారు. స మావేశానికి ముఖ్య అతిథిగా బి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు, ఆశా యూనియన్ గౌరవ అధ్యక్షులు జి. రాంబాబు యాదవ్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) ఆశా వర్కర్ల సేవలను గుర్తించి వారికి అండగా నిలిచారని గుర్తుచేశారు. సమైక్య పాలనలో కేవలం రూ. 1,000 నుండి రూ. 1,500 నామమాత్రపు ఇన్సెంటివ్‌లతో వెట్టిచాకిరీ చేసిన ఆశాలకు, కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గౌరవ వేతనాన్ని తొలుత రూ. 6,000లకు, ఆపై 30 శాతం పీఆర్సీ పెంపుతో ఏకంగా రూ. 9,750లకు పెంచి దేశంలోనే అత్యధిక వేతనం అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. వేతన పెంపుతో పాటు ఆశా కార్యకర్తలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను కూడా మంజూరు చేసి మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని కొనియాడారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా ఆశా కార్యకర్తలకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నిర్లక్ష్యం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.--- ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ప్రధానాంశాలుఆశా కార్యకర్తలకు నెలకు రూ. 18,000/- ఫిక్స్ వేతనం చెల్లించాలి.ఉద్యోగ భద్రత కల్పించాలి.ఆశాలపై తీవ్ర మానసిక ఒత్తిడి తెస్తున్న ఏఎన్సి టార్గెట్లను ఎత్తివేయాలి.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆశా వర్కర్లందరికీ వర్తింపజేయాలి.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరిస్తే ఆశా కార్యకర్తలతో కలిసి పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలుగా దాసరి శైలజ, రాష్ట్ర కార్యదర్శి గా సులోచనాను ప్రకటించడం జరిగింది. కార్యక్రమం లో ఆశా యూనియన్ రాష్ట నాయకులు లక్ష్మి , శ్రీనివాస్ జిల్లా ప్రతినిధులు, నాగేశ్వరావు, కుమార్, నాయకులు, పెద్ద సంఖ్యలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీచైతన్య సాంస్కృతిక ఉత్సవం

- విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మానసిక ఉత్సాహం పెంపొందించడమే లక్ష్యం
- పోటీ పరీక్షలను ఎదుర్కొనేలా విద్యార్థులకు ప్రముఖుల దిశానిర్దేశం





**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** శ్రీచైతన్య జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవాలు ఆదివారం శ్రీ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ప్రాంగణంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థుల్లో మానసిక ఉత్సాహం, ఆత్మ విశ్వాసం పెంపొందించడంతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ముఖ్య అతిథిగా, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, మనో విశ్లేషకులు శ్రీధర్ వీరమల్ల, విద్యావేత్త, దార్శనికుడు, సేవా కార్యక్రమాల నిర్వాహకుడు చావ సత్యనారాయణ ప్రసాద్, ఎస్‌సీఐటీ డీన్ డాక్టర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ కేవలం 135 మంది విద్యార్థులతో ఒకే క్యాంపస్‌తో ప్రారంభమైన శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలు నేడు శాఖోపశాఖలుగా విస్తరించి విద్యారంగంలో విశేష గుర్తింపు పొందాయన్నారు. పోటీ పరీక్షల్లో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించి విద్యార్థుల్లో మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన అనేకమంది విద్యార్థులు నేడు రాష్ట్ర, దేశ, విదేశాల్లో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు.ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీధర్ వీరమల్ల మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక విలక్షణమైన వ్యక్తి అని, ఎవరూ ఇతరులకంటే తక్కువ కాదనే భావనతో ముందుకు సాగాలన్నారు. ఇతరులతో తమను తాము పోల్చుకోకుండా, తమ సామర్థ్యాలపై నమ్మకం పెంచుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని సాధించవచ్చని సూచించారు.విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలను, తాము లక్ష్యాలను సాధించినప్పుడు వారికి కలిగే ఆనందాన్ని నిరంతరం గుర్తుంచుకోవాలని చెప్పారు. అయితే పిల్లల శక్తి సామర్థ్యాలకు మించిన లక్ష్యాలను తల్లిదండ్రులు వారిపై రుద్దకూడదని హితవు పలికారు. ఎలాంటి పరీక్షల్లోనైనా విజయం సాధించాలంటే చదవడం, మననం చేసుకోవడం, విశ్లేషించుకోవడం, రాయడం వంటి అంశాలను నిరంతరం సాధన చేయాలన్నారు. క్రమశిక్షణ, ప్రణాళికాబద్ధమైన దినచర్యతో ప్రతి పనినీ విజయవంతంగా పూర్తి చేయవచ్చని తెలిపారు.సభ అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు, గీతాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రాంగణం సందడిగా మారిందికార్యక్రమంలో చావ సత్యనారాయణ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు డాక్టర్ బి. సాయిగీతిక, డాక్టర్ రావుతేజ్, డీజీఎం చేతన్ మాధుర్, ఏజీఎంలు సి.హెచ్. బ్రహ్మం, జి. గోపాల కృష్ణ, జి. ప్రకాష్, డీన్లు వంశీ, డి. శ్రీనివాసరావు, కృష్ణ, కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కుక్క కాటును నిర్లక్ష్యం చేయొద్దు : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గణేశ్వర్



**మెదక్, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ :** సెప్టెంబర్ 28 న ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని రేబిస్ వ్యాధి పట్ల అవగాహన కల్పించడానికి, దాని నిర్మూలనకు ప్రపంచ ఆరోగ్య సంస్థ, గ్లోబల్ అలయన్స్ ఫర్ రాబిస్ కంట్రోల్ సంస్థ, ప్రపంచ జంతు ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ, యూ.ఎస్. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ మొదలైన అంతర్జాతీయ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 28 నాడు ప్రపంచ రేబిస్ దినోత్సవంను మొదటి రేబిస్ వ్యాక్సిన్‌ను కనుగొన్న ప్రముఖ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ మరణించిన రోజుకు గుర్తుగాజరుపుతున్నారు.చాలా మందికి కుక్కల్ని, పిల్లుల్ని పెంచడం చాలా ఇష్టం కావచ్చు కానీ కుక్క, పిల్లి కరిచినా, గోకినా, (గాయంపై) నాకినా ప్రాణాంతకమే. కుక్కల్ని, పిల్లుల్ని పెంచేవాళ్ళు నిరంతరం జాగ్రత్తగా వుండాలి. కుక్కల్ని, పిల్లుల్ని సొంత పిల్లల లెక్క ముద్దాడడం, మూతిలో మూతి పెట్టడం చాలా ప్రమాదకరం. వ్యాధుల్ని కొనితెచ్చుకోవడమే అని ప్రపంచ ఆరోగ్య సంస్థతో పాటు ఇతర చాలా సంస్థలు తెలుపుతున్నాయి. రేబిస్ ఒక ప్రమాదకరమైన వైరస్ వ్యాధి. ఇది నరాల వ్యవస్థపై దాడి చేస్తుంది. ఒకసారి లక్షణాలు కనిపిస్తే దాదాపు ప్రాణాంతకం. కుక్కలు, గబ్బిలాలు లేదా ఇతర జంతువులు కరవడం లేదా గోకడం ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుంది. కొన్ని వారాల నుంచి నెలల వరకు ఈ వైరస్ శరీరంలో నిద్రాణంగా ఉంటుంది. కాటు వేసిన చోట దురద, నొప్పి ఉన్నట్లయితే, జ్వరం, ఫ్లూ, అలసట, తలనొప్పి, ఒళ్లు నొప్పులు లాంటి లక్షణం వుంటే,అధికంగా లాలాజలం, మింగడంలో ఇబ్బందులు వుంటే, హైడ్రోఫోబియా (నీటి భయం) నీటిని చూసినా, దాని గురించి ఆలోచించినా భయపడుతుంటే, గందరగోళం, ఆందోళనగా వుంటే, కండరాల నొప్పులు, పక్షవాతంలాగా వుంటే రేబిస్ సోకినట్టే. అప్పుడు చికిత్సవచేసినా కష్టమే. కాబట్టి కుక్క కరిచిన వెంటనే చికిత్స అవసరం.రేబిస్ లక్షణాలు కనిపించడానికి ముందు చికిత్స తీసుకుంటే దానిని వంద శాతం నివారించవచ్చు. ఒక జంతువు కాటు లేదా గీతలు పడినప్పుడు వెంటనే గాయాన్ని శుభ్రం చేసి, వైద్య నిపుణుడిని సంప్రదించాలి. సరైన సమయంలో వ్యాక్సిన్ తీసుకుంటే పూర్తి రక్షణ లభిస్తుంది. కాబట్టి కుక్క, ఇతర జంతువుల కాట్లను నిర్లక్ష్యం చేయరాదని, తక్షణం వైద్యం చేయించుకోవాలని డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ గణేశ్వర్ తెలిపారు. జంతువు కరిచిన వెంటనే గాయాన్ని సబ్బుతో కనీసం 15 నిమిషాల పాటు కడగాలన్నారు. సొంత వైద్యం చేయరాదని, ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలి. ఆలస్యం చేస్తే ప్రాణాలకు ప్రమాదం. పెంపుడు జంతువులకు సకాలంలో రేబిస్ టీకాలు వేయించాలన్నారు. వీధి కుక్కలతో జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా చిన్నారులను కుక్కలు, పిల్లులు, జంతువులకు దూరంగా ఉంచేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. సరైన సమయంలో వైద్యం అందితే రేబిస్ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని, జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆంటీ రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో వున్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గణేశ్వర్ తెలిపారు.

# జేఏసీ మున్నూరు కాపు నగర కమిటీకి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత





**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా మున్నూరు కాపు జేఏసీ సమావేశం శ్రీ హర్ష హోటల్ గాంధీచౌక్ నందు సుమారుగా 200 మంది ముఖ్య నేతలతో జరిగినది . ఈ కార్యక్రమంలో ఇటీవల నియమించబడిన జేఏసీ మున్నూరు కాపు నగర కమిటీని జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ చేతుల మీదుగా సత్కరించి , నియామక పత్రాలను అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బచ్చుమధు , జేఏసీ కన్వీనర్ మదూరి సైదారావు , ఖమ్మంజిల్లా జేఏసీ అధ్యక్షులు యర్రా అప్పారావు , ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజా , జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మాటేటి రవి , నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ , కార్యదర్శి బండి నవీన్ , నగర యువజన విభాగం అధ్యక్షులు గోలెపు గణేష్ , కార్యదర్శి వేల్పుల రామకృష్ణ తదితర మున్నూరు కాపు నాయకులు , కుల బాంధవులు పాల్గొన్నారు . జిల్లాల మున్నూరు కాపు కుటుంబాల సంక్షేమ కోసం అహర్నిశలు కృషి చేసిన కుల సంఘ నాయకులను గుర్తు చేసుకున్నారు . ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు .

# వచ్చే మార్చి కల్లా నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

- బోనకల్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క









**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** వచ్చే మార్చి కల్లా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ లతో కలిసి పరిశీలించారు.నిర్మాణాల్లో అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ స్ట్రక్చర్ నిర్మాణం పూర్తయిందన్నారు. ఆకాడమిక్ 3, 4 బ్లాకుల ఫ్రంట్, బ్యాక్ వింగ్ లు పూర్తయినట్లు, 1, 2 బ్లాకుల్లో బ్యాక్ వింగ్ పూర్తి అవగా, ఫ్రంట్ వింగ్ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. సీనియర్ హాస్టళ్లు 9 లో 3 హాస్టళ్లు పూర్తవగా, 2 హాస్టళ్ల నిర్మాణం పురోగతిలో ఉండగా, 4 హాస్టళ్ల నిర్మాణాలు బేస్ మెంట్ వరకు జరిగాయని అన్నారు. జూనియర్ 4 హాస్టళ్లకు సంబంధించి నిర్మాణాలు పూర్తయినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పేరెంట్స్ వెయిటింగ్ హాల్ నిర్మాణం స్లాబ్ పూర్తయినట్లు, కిచెన్, డైనింగ్ హాల్ నిర్మాణాలు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు.నిర్మాణ పనుల్లో ఎక్కడ ఆలస్యం అలసత్వం ఉండకూడదని గుత్తేదారులకు, అధికారులకు తెలిపారు. యంగ్ ఇండియా పాఠశాల పనులను మరింత వేగవంతం చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. నిర్మాణ కార్మికుల సంఖ్యను పెంచుకుని, పనులను మరింత వేగవంతం చేసి, మార్చి కల్లా పూర్తి స్థాయిలో పూర్తి చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న తరగతి గదులను, హాస్టల్ సముదాయాలను, సైన్స్, కంప్యూటర్స్ ఇతర ల్యాబ్ భవనాలను డిప్యూటీ సీఎం పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్ లో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం దక్కుతుందని, ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందని డిప్యూటీ సీఎం అన్నారు. అక్షరమే ఆయుధంగా మలుచుకొని తెలంగాణ బిడ్డలు చదువుకొని బాగా ఎదగాలన్నారు. అక్షరం ద్వారానే అంతరాలు లేని సమాజం నిర్మాణ అవుతుందన్నారు. కుల, మత, వర్గ, ప్రాంత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అందరూ ఒకేచోట చదువుకోవాలని లక్ష్యంతోనే ఈ పాఠశాలలను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఒకే చోట విద్యను అభ్యసిస్తే వసుదైక కుటుంబ భావన అందరిలోనూ ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, ఆర్ అండ్ ఎస్ ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జీతం ప్రైవేట్ ప్రాక్టీస్...?

- కల్లూరు ప్రభుత్వ వైద్యుడి వ్యవహారంపై ప్రశ్నల వర్షం
- తిరువూరులో ప్రైవేట్ నర్సింగ్‌హోమ్ నిర్వహణ
- వారం రోజుల్లో ఇద్దరు మహిళల మృతి
- డెలివరీ అనంతరం డెంటల్ డాక్టర్ దీప్తి మృతి, వారం క్రితం కుమారి మృతి
- తెలంగాణలో విధులు, ఆంధ్రాలో సొంత ప్రాక్టీస్ సమగ్ర విచారణకు ప్రజలు డిమాండ్

**ఖమ్మం, కల్లూరు, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా కల్లూరు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సూపరింటెండెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ రమేష్‌కు సంబంధించిన వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ వైద్యుడిగా కల్లూరులో బాధ్యతలు నిర్వహించాల్సిన వ్యక్తి ఆంధ్రప్రదేశ్‌లోని తిరువూరు పట్టణంలో ప్రైవేట్ నర్సింగ్‌హోమ్ నిర్వహిస్తూ వైద్య సేవలు అందిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర శాఖాపరమైన విచారణ జరపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.తిరువూరులోని ఎంవీఎస్ సర్జికల్ అండ్ మెటర్నిటీ నర్సింగ్ హోమ్‌లో వారం రోజుల వ్యవధిలో ఇద్దరు మహిళలు మృతి చెందడంతో ఈ అంశం మరింత వెలుగులోకి వచ్చింది. వరుస మరణాల నేపథ్యంలో అధికారులు ఆసుపత్రిపై చర్యలు చేపట్టి, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొత్త పేషెంట్లను చేర్చుకోవద్దని, వైద్య సేవలు నిర్వహించవద్దని ఆదేశించినట్లు సమాచారం.

**డెలివరీ అనంతరం డెంటల్ డాక్టర్ మృతి**

తిరువూరు శాంతినగర్‌కు చెందిన తాళ్ల దీప్తి డెంటల్ డాక్టర్‌గా పనిచేస్తున్నట్లు ప్రసవం కోసం ఎంవీఎస్ నర్సింగ్‌హోమ్‌కు వచ్చిన ఆమె మగబిడ్డకు జన్మనిచ్చిన అనంతరం అధిక రక్తస్రావంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.పరిస్థితి విషమించిన సమయంలో మెరుగైన వైద్య సదుపాయాలున్న ఆసుపత్రికి తరలించడంలో ఆలస్యం జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపించినట్లు సమాచారం. అనంతరం మృతదేహాన్ని అంబులెన్స్‌లో ఉంచి ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు.

**వారం క్రితం మరో మహిళ మృతి**

ఇదే ఆసుపత్రిలో వారం రోజుల క్రితం మైలవరం మండలం మొరుసుమల్లి గ్రామానికి చెందిన బండారు కుమారి (45) గాల్‌బ్లాడర్ స్టోన్‌కు ఆపరేషన్ చేయించుకున్న అనంతరం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యమే తమ కుటుంబ సభ్యురాలి మృతికి కారణమని ఆరోపిస్తూ ఆసుపత్రి ఎదుట రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టినట్లు సమాచారం.ఇలా కొద్దిరోజుల వ్యవధిలోనే రెండు మరణాలు చోటుచేసుకోవడంతో ఆసుపత్రి వైద్య సేవలు, ఆపరేషన్ల విధానం, అత్యవసర వైద్య సదుపాయాలపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**కల్లూరులో ప్రభుత్వ ఉద్యోగం, తిరువూరులో ప్రైవేట్ వైద్యం?**

డాక్టర్ రమేష్ కల్లూరు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో బాధ్యతలు నిర్వహిస్తుండగా, తిరువూరులో ప్రైవేట్ నర్సింగ్‌హోమ్ నిర్వహణతో పాటు వైద్య సేవలు అందిస్తున్నారన్న ఆరోపణలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.ప్రభుత్వ వైద్యుడిగా నియమితులైన చోటే పూర్తి స్థాయి విధులు నిర్వహిస్తున్నారా, ప్రభుత్వ విధులకు హాజరు నమోదవుతున్న సమయంలో తిరువూరులో ప్రైవేట్ వైద్య సేవలు ఎలా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రైవేట్ వైద్య ప్రాక్టీస్‌కు అనుమతి ఉందా, ఆసుపత్రి నిర్వహణలో ఆయన పాత్ర ఏమిటి, అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వ ఖజానా నుంచి జీతం పొందుతూ, అదే సమయంలో మరో రాష్ట్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారనే ఆరోపణలు నిజమా, అన్న అంశాన్ని సంబంధిత శాఖ అధికారులు రికార్డుల ఆధారంగా తేల్చాల్సిన అవసరం ఉంది.గత ఘటనలపైనా ఆరోపణలుడాక్టర్ రమేష్‌పై గతంలోనూ కొన్ని ఆపరేషన్లకు సంబంధించి ఆరోపణలు వచ్చాయని, చికిత్స అనంతరం రోగులు మృతి చెందిన సందర్భాల్లో కుటుంబాలతో ఆర్థికంగా రాజీ చేసుకున్నారనే ఆరోపణలు కొందరు బాధితులు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక విచారణ నివేదికలు, న్యాయపరమైన నిర్ధారణ ప్రజల ముందుకు రావాల్సి ఉంది.

**విధులు ఎక్కడ, వైద్యం ఎక్కడ?**

ప్రభుత్వ వైద్యుడి విధులు, ప్రైవేట్ ఆసుపత్రి నిర్వహణ రెండూ ఒకేసారి కొనసాగుతున్నాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. హాజరు రిజిస్టర్లు, డ్యూటీ రోస్టర్, జీతం చెల్లింపుల వివరాలు, సెలవుల రికార్డులు, ప్రైవేట్ ప్రాక్టీస్‌కు సంబంధించిన అనుమతులు తదితర అంశాలను అధికారులు పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.అదేవిధంగా ఎంవీఎస్ నర్సింగ్‌హోమ్‌లో జరిగిన రెండు మరణాలపై వైద్య నిపుణుల కమిటీతో స్వతంత్ర విచారణ జరిపి, మరణాలకు అసలు కారణాలను వెల్లడించాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.ప్రభుత్వ ఉద్యోగి విధులు ఒక రాష్ట్రంలో, ప్రైవేట్ వైద్యం మరో రాష్ట్రంలో కొనసాగుతున్నదా? అన్న ప్రశ్నకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆరోపణలు నిజమని విచారణలో తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు తప్పని తేలితే వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని పలువురు కోరుతున్నారు.ఇద్దరు మహిళల మృతిపై వైద్యపరమైన విచారణతో పాటు, ప్రభుత్వ వైద్యుడి విధులు, ప్రైవేట్ ప్రాక్టీస్ వ్యవహారంపైనా తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్లే పార్టీకి మూలస్తంభాలు : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

- రూ. 7.90 కోట్లతో పర్యాటక వసతుల కల్పన పనులకు శంకుస్థాపన
- గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు
- గ్రామాల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తయ్యేలా ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించాలి
- సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మహిళల ఆర్థిక బలోపేతానికి వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం
- చింతకాని మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం





**ఖమ్మం, చింతకాని, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** పర్యాటక వసతుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాలకు కొత్త శోభ తీసుకురావడంతో పాటు స్థానికంగా ఉపాధి, ఆర్థిక అవకాశాలు పెరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌లతో కలిసి డిప్యూటీ సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.చింతకాని మండల కేంద్రంలోని చెరువు వద్ద రూ.7 కోట్ల 90 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పర్యాటక వసతుల కల్పన పనులకు, పందిళ్లపల్లి నుండి అనంతసాగర్ మీదుగా చింతకాని జడ్పీ రోడ్డు వరకు రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, జగన్నాథపురంలో ఖమ్మం–బోనకల్ ఆర్అండ్‌బీ రోడ్డు నుండి న్యూ మార్కెట్ మీదుగా మత్కేపల్లి– పందిళ్లపల్లి వరకు రూ. 4 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పంచాయతీరాజ్ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, చింతకాని పరిధిలోని నరసింహాపురం ఎస్సీ కాలనీలో రూ.18 లక్షలతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, నాగులవంచ గ్రామంలో నాగులవంచ నుండి రైల్వే కాలనీ ఆర్ అండ్ బీ రోడ్డు అండర్‌పాస్ వరకు రూ. 5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటి సీఎం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో మౌళిక వసతులను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా గత 34 నెలలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామనితెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తయ్యేలా ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలని సూచించారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, ప్రస్తుతం మార్కెట్‌లో కిలో రూ.60 పైగా విలువైన సన్న బియ్యాన్ని రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ. 5 లక్షలు జమ చేస్తున్నామని తెలిపారు.మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండవ విడతలో మరో రెండున్నర లక్షల ఇండ్ల మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీ లేని రుణాలను ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మహిళలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి బస్సులు, సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు-కూలీ సంక్షేమమే సమాజ ప్రగతి

- జాతీయ ఉపాధ్యక్షులు జె.వి చలపతిరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు
- శ్రమకు తగ్గ గౌరవం ఇవ్వాలి
- ఖమ్మం వేదికగా ఏఐకెఎంఎస్ 4వ జాతీయ మహాసభలు
- 28న భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ




**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** నేలను నమ్ముకుని పంట పండించే రైతు చేతుల్లోనే దేశ ఆహార భద్రత ఉందని, చెమట చిందించి సమాజ నిర్మాణానికి బాటలు వేసే కూలీ శ్రమలోనే దేశ అభివృద్ధి దాగి ఉందని చాటిచెప్పేలా అఖిల భారత రైతు–కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) 4వ అఖిల భారత మహాసభలకు ఖమ్మం నగరం వేదిక కానుందని జాతీయ ఉపాధ్యక్షులు జె.వి చలపతిరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు లు అన్నారు. ఖమ్మం నగరంలో టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో అఖిల భారత రైతు–కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) 4వ అఖిల భారత మహాసభలకు సర్వం సిద్ధమైన సందర్భంగా ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ నెల సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న ఈ మహాసభలకు సర్వం సిద్ధమైంది. 'వ్యవసాయాన్ని కాపాడండి – రైతాంగాన్ని రక్షించండి' అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ మహాసభలు రైతు, వ్యవసాయ కార్మికుడు, కూలీ ఎదుర్కొంటున్న సమస్యలపై సమాజంలో చైతన్యం తీసుకురావడంతో పాటు, శ్రమకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యతను నేటి తరానికి గుర్తుచేయనున్నాయి. ముఖ్యంగా యువత సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగేందుకు ఈ మహాసభలు ఒక సందేశ వేదికగా నిలవనున్నాయి. 28న భారీ ప్రజా ప్రదర్శన మహాసభల్లో భాగంగా సెప్టెంబర్ 28న మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుంచి భారీ ప్రజా ప్రదర్శన ప్రారంభమై యస్ఆర్ అండ్ బిజియస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వరకు కొనసాగనుంది. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కాలేజీ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ బహిరంగ సభకు ఏఐకెఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య అధ్యక్షత వహించనున్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆశిష్ మిట్టల్, జాతీయ ఉపాధ్యక్షులు నిర్భయ్ సింగ్, జె.వి. చలపతి రావు, జాతీయ కార్యదర్శి బాలచందర్ షడంగీతో పాటు పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, బీహార్, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాలకు చెందిన నాయకులు ప్రసంగించనున్నారు.వ్యవసాయం కేవలం ఒక వృత్తి కాదని, కోట్లాది ప్రజల జీవితాలకు అన్నం పెట్టే జీవనాధారమని మహాసభలు చాటి చెప్పనున్నాయి. రైతు పొలంలో పండించే ప్రతి గింజ వెనుక అతని శ్రమ, ఆశ, కుటుంబ భవిష్యత్తు దాగి ఉంటుంది. అదే విధంగా కూలీ చెమట చుక్కల్లో పట్టణాల నిర్మాణం, గ్రామాల అభివృద్ధి, సమాజ పురోగతి కనిపిస్తాయి. అందుకే రైతు, వ్యవసాయ కార్మికుడు, కూలీ సమస్యలను కేవలం ఒక వర్గానికి సంబంధించిన సమస్యలుగా కాకుండా సమాజం మొత్తం బాధ్యతగా చూడాల్సిన అవసరాన్ని ఈ మహాసభలు ముందుకు తీసుకురానున్నాయి. 29న జెండా ఆవిష్కరణ.. కీలక అంశాలపై చర్చ సెప్టెంబర్ 29న ఉదయం 9 గంటలకు జాతీయ అధ్యక్షుడి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరుగుతుంది. అనంతరం ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ గోపినాథ్ ఆహ్వానం, ప్రొఫెసర్ మనోరంజన్ మహంతి ప్రారంభోపన్యాసంతో మహాసభలు ప్రారంభమవుతాయి. సౌహార్ద ప్రతినిధుల సందేశాలు, జాతీయ కమిటీ పిలుపు, ఉద్యమ నిర్మాణంపై సమీక్ష, వివిధ తీర్మానాలు, భవిష్యత్ కర్తవ్యాలపై విస్తృతంగా చర్చించనున్నారు. అలాగే నూతన జాతీయ కార్యనిర్వాహక కమిటీని ఎన్నుకోనున్నారు. నేటి యువత సాంకేతికత, విద్య, ఉద్యోగాల వైపు వేగంగా అడుగులు వేస్తున్న తరుణంలో సమాజానికి అన్నం పెట్టే రైతు, సమాజ నిర్మాణంలో భాగస్వాములైన కూలీల జీవనాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. మన అభివృద్ధి వెనుక ఎవరి శ్రమ ఉందో గుర్తించడం, శ్రమించే మనిషిని గౌరవించడం, సమాజంలోని బలహీన వర్గాల పట్ల మానవీయతతో స్పందించడం ప్రతి యువకుడి సామాజిక బాధ్యతగా మారాల్సిన అవసరాన్ని ఈ మహాసభలు గుర్తుచేస్తున్నాయి. రైతు పొలంలో మొలిచే పంటలా, కూలీ చెమటతో ఎదిగే సమాజంలా, మనుషుల మధ్య పరస్పర గౌరవం, సహకారం, మానవత్వం పెరిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందనే సందేశాన్ని ఈ మహాసభలు ప్రజల్లోకి తీసుకెళ్లనున్నాయి. ప్రజా ప్రదర్శన, సభలకు మీడియా సహకారం కోరిన ఏఐకెఎంఎస్ సెప్టెంబర్ 28న నిర్వహించనున్న ప్రజా ప్రదర్శన, బహిరంగ సభలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కవర్ చేసి ప్రజలకు సమాచారం అందించాలని ఏఐకెఎంఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర అధ్యక్షులు యం. భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు ఐలయ్య, మండల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆప్యాయ పలకరింపులు

- సామాన్యుడిలా బల్లపై కూర్చొని టీ తాగిన డిప్యూటీ సీఎం!
- ముదిగొండ టీ స్టాల్ వద్ద డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముచ్చట్లు



**ఖమ్మం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** అధికార గర్వం లేని ఆత్మీయత, ప్రజా నాయకుడికి ఉండాల్సిన నిజమైన నిరాడంబరత ముదిగొండ మండల కేంద్రంలో శనివారం ఆవిష్కృతమైంది. మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన హోదాను పక్కనబెట్టి, అత్యంత సాధారణ మానవుడిలా ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రజల మధ్యన గడిపారు. ముదిగొండ సెంటర్‌లోని 'నీల్ కమల్ టీ స్టాల్' వద్ద కాన్వాయ్‌ను ఆపిన డిప్యూటీ సీఎం, అక్కడ ఉన్న బల్లపై కూర్చొని ప్రశాంతంగా టీ తాగారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్వయంగా తమ ముందుకు వచ్చి సామాన్యుడిలా టీ తాగుతుండడం చూసి స్థానికులు, ప్రయాణికులు ఆశ్చర్యానందాలకు లోనయ్యారు. ఆయనను చూసేందుకు, మాట్లాడేందుకు జనం పోటీ పడగా, యువత ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో పలకరిస్తూ భట్టి విక్రమార్క అందరి మనస్సులను గెలుచుకున్నారు. ప్రజా సంక్షేమంపై ప్రత్యక్ష ఆరా టీ స్టాల్ పరిసరాల్లో ఉన్న మహిళలను ఆప్యాయంగా పలకరించిన డిప్యూటీ సీఎం, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారి బానోతు రాంజీ, కూరగాయల వ్యాపారి నరసమ్మలను పలకరించి, ముదిగొండలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులపై అభిప్రాయం అడిగారు. "సార్, మునుపటి కంటే ఇప్పుడు రోడ్డు వెడల్పు కావడం మాకు ఎంతో ఆనందంగా ఉంది" అని నరసమ్మ సంతోషం వ్యక్తం చేశారు. కాగా, విస్తరణలో ఇండ్లు కోల్పోయామని కొందరు ఆయన దృష్టికి తేగా, "ఎవరూ ఆందోళన చెందవద్దు, ఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరపున ఇండ్లు ఇస్తాం" అని భరోసా ఇచ్చారు. రోడ్డు పక్కన చెప్పులు కుట్టుకునే పల్లె నాగభూషణంను డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా పలకరించి కులవృత్తి, కుటుంబ పోషణ గురించి అడిగారు. దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్నానని, ఆర్థిక సహకారం అందిస్తే చిన్న డబ్బా ఏర్పాటు చేసుకుంటానని నాగభూషణం కోరగా... ఆయన కుమారుడు పల్లె సురేష్ పేరిట 'రాజీవ్ యువ వికాసం' కింద రూ. లక్ష వరకు రుణ సహాయం అందిస్తామని మాట ఇచ్చారు. వెంకటాపురం గ్రామానికి చెందిన ఎండ్రోటి యశోద అనే నిరుపేద మహిళ ఇద్దరు ఆడపిల్లలతో అద్దె ఇంట్లో పడుతున్న కష్టాలను వివరించగా, తక్షణమే స్పందించిన డిప్యూటీ సీఎం, రాబోయే 'ఇందిరమ్మ ఇండ్ల' జాబితాలో ఆమెకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేయాలని అక్కడే ఉన్న సర్పంచ్‌ను ఆదేశించారు. అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ అనంతరం ముదిగొండలో రూపుదిద్దుకుంటున్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటి వరకు జరిగిన పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, మిగిలిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దానితో పాటు పట్టణంలో శరవేగంగా జరుగుతున్న రోడ్డు వెడల్పు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ఒకే రోజు నియోజకవర్గ అభివృద్ధి పనులను సమీక్షిస్తూనే, మరోవైపు సామాన్య ప్రజల కష్టాలను ఆలకించి అక్కడికక్కడే పరిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీరుపై ముదిగొండ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# నిలబడు...ప్రశ్నించు..పోరాడు



**నేటి శుభోదయ :**

నిశ్శబ్దంగా భరించడం నిర్జీవ లక్షణం,
నిలబడి ప్రశ్నించడమే
'భగత్' ఆలోచనా విధానం !
మత్తు వదిలి మేల్కో ఓ నవతరం
యువకుడా..!
అన్యాయాన్ని ఎదిరించడమే కదా విప్లవ
ప్రథమ పాఠం!
ఇంక్విలాబ్ జిందాబాద్...
ఇంక్విలాబ్ జిందాబాద్!
ఆనాడు తెల్లదొరల గుండెల్లో
నిద్రపోయావు..!
నేడు దిశాహీనమైన తరాన్ని
ఉరకలెత్తించాల్సిన స్ఫూర్తివి నీవు !
వ్యసనాల ఊబిలో,
సామాజిక మాధ్యమాల
మాయలో పక్కదారి పడుతున్న
యువశక్తి ని మేల్కొల్పాలి నీవు !
చేతిలో డిగ్రీలు న్నా కొలువులు లేక, నిరుద్యోగ రక్కసి కోరల్లో నలిగిపోతూ,
ఆశలు కోల్పోయి ఆత్మహత్యలకు శరణు అంటున్నారు నీ సోదరులు !
ఉరితాడును ముద్దాడిన వీరుడి వారసులై సమస్యలకు భయపడి వెనకడుగు వేస్తారా?
నాడు నువ్వు చెప్పిన సత్యం నేటికీ సజీవం !
పాలకుల రంగులు మారినా మారలేదు సామాన్యుడి భాగ్యం!
ప్రజా వ్యతిరేక విధానాల చీకట్లను చీల్చడానికి,
ఉపాధి హక్కుల ఉషోదయాన్ని తేవడానికి,
నీ ఆలోచనలకు పదును పెట్టు... నీ గొంతుకను సానబెట్టు!
విజ్ఞానపు పుస్తకమే నీ ఆయుధం, కులమతాల విభేదాలు వీడటమే నీ ప్రథమ కర్తవ్యం!
హక్కుల సాధనకై రాజ్యాంగబద్ధంగా కదం తొక్కు,
నిరంకుశత్వపు పునాదులు కదిలేలా నినదించు!
23 ఏళ్లకే దేశం కోసం ప్రాణాలర్పించిన ఆ అగ్నికణం,
నేటి మన పోరాటాలకు ఎప్పటికీ ఒక దిక్సూచి !
భగత్ సింగ్ ఆశయాలను గుండెల్లో నింపు కుందాం !
అసమానతలు లేని సమసమాజం కోసం నినదిద్దాం !! .....

( గిరి ప్రసాద్ సోముల.., జర్నలిస్ట్ )

# స్వర్గీయ ఆచార్య



**నేటి శుభోదయ :** కొండ లక్ష్మణ్ బాపూజీ గారి 111వ జయంతి ని పురస్కరించుకుని యాదగిరిగుట్టలో అఖిల భారత పద్మశాలి అన్న సత్రం ఆధ్వర్యంలో శ్రీకర హాస్పటల్ ఫిర్జాదిగూడ డాక్టర్లచే ఉచితం మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 150 మందికి బిపి ,షుగరు ,ఈసీజీ పరీక్షలు చేసి అవసరమున్నవారికి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్ర కార్యనిర్వాక అధ్యక్షులు అధ్యక్షులు దికొండ జోగయ్యగారు మాట్లాడుతూ స్వర్గీయ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తుదిశ్వాస వరకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పని చేశారని వారి ఆశయాలను ఎంతో ఉత్తమమైనవి అని కొనియాడారు. సత్ర ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ బాపూజీ గారు స్వతంత్ర ఉద్యమంలో, 19 69తెలంగాణ ఉద్యమం, మలి ఉద్యమంలో కూడా పాల్గొన్నారు. దేశంలో సహకార సంఘాలకు రూపకల్పన లో ఆయన ప్రధానపాత్ర పోషించారు. ఈ మెగావైద్య శిబిరంలో పాలొన్న శ్రీకర హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్ మార్త బాలకృష్ణ ,డాక్టర్ వినోద్ ,డాక్టర్ నగేష్, డాక్టర్ రవితేజ గార్లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తూ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్రం ఉపాధ్యక్షులు చుంచు నాగభూషణం, కోశాధికారి బడుగు మల్లేష్, సహాయ కార్యదర్శి గుజ్జ బలరాం, కార్యవర్గ సభ్యులు కోడూరు నరసింహ రాజు, గంజి సూర్యనారాయణ , పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షు లు ఎర్రగుంట్ల వెంకటేష్, స్థానిక సంఘ కార్యవర్గ సభ్యులు దీకొండ వెంకటేష్, మెరుగు మధు, ఎర్రగుంట్ల శేఖర్, ఏక్కల దేవి భాస్కర్, సత్ర ధర్మకర్తలు పులుగం చక్రపాణి, కైరం కొండ మధుసూదన్, అంకం నరసింహ, భోగ పురుషోత్తం, పులగం బిక్షపతి, పులుగం కైలాసం,గుజ్జ నిర్మల, మిర్యాల లక్షి , పెద్ద ఎత్తున స్థానికులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# గన్ పహాడ్ బస్తీలో గణేశ లడ్డూ వేలం రెండు లక్షల డెబ్బై ఏడు వేలకు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** గగన్ పహాడ్ బస్తీలోని శివ గణేశ్ మిత్రుల యువజన సంఘం ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యుడు టి ప్రకాష్ గౌడ్ సమక్షంలో లడ్డూ వేలం పాట నిర్వహించారు. వేలం పాట ఆసక్తిగా కొనసాగింది. శాసనసభ్యుడు స్వయంగా వేలం పాట నిర్వహించి ఆకర్షించారు. ఈ వేలం పాటలో స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని రెండు లక్షల డెబ్బై ఏడు వేల ఏడు వందల ఎనభై ఒక రూపాయలకు పోటీ పడి టి సంపూర్ణబాయ్ దక్కించుకుంది. ఉత్కంఠగా సాగిన పోటీలో ఆమెతో మాజీ ప్రజా ప్రతినిధి కిష్టయ్య గౌడ్, శీలం జగన్ మోహన్ రెడ్డి, సూరెడ్డి సాయి రెడ్డి, సద్గుణచారి, నాగరాజులు పోటీ పడ్డారు. చివరికి బాయమ్మ సొంతం చేసుకుంది. వరుసగా ఆమె ఆరు సార్లు సొంతం చేసుకుంది. శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్ ఆమెను అభినందించి లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా టి సంపూర్ణబాయ్ మాట్లాడుతూ, దివ్య లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం తన పూర్వ జన్మ సుకృతమని, స్వామి వారి కృపతో గగన్ పహాడ్ బస్తీ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# హెచ్‌సీయూ ఎన్నికల్లో బీఎస్ఎఫ్ తరపున స్నేహ వంకుడోతు జనరల్ సెక్రెటరీ పదవికి పోటీ.

**శేరిలింగంపల్లి , సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :**

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం ఎన్నికల్లో జనరల్ సెక్రెటరీ పదవికి బహుజన్ స్టూడెంట్స్ ఫ్రంట్ (బీఎస్ఎఫ్) తరపున స్నేహ వంకుడోతు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బహుజన విద్యార్థుల స్వయంప్రతిపత్తి, సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులను కేంద్రంగా చేసుకుని ఈసారి బీఎస్ఎఫ్ స్వతంత్రంగా ఎన్నికల బరిలోకి దిగుతోంది. వరంగల్ జిల్లాలోని గిరిజన గ్రామానికి చెందిన స్నేహ జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యాభ్యాసం అనంతరం ఢిల్లీ విశ్వవిద్యాలయంలో డిగ్రీ పూర్తి చేశారు. ప్రస్తుతం హెచస◌ీయూలో సామాజిక శాస్త్రంలో మాస్టర్స్ చేస్తున్నారు. రిజర్వేషన్ల ద్వారా తనలాంటి ఆదివాసీ, బహుజన విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలు లభించాయని, ఆ హక్కుల పరిరక్షణ కోసం విద్యార్థి సంఘం వేదికగా పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. బుద్ధుడు, పూలే, సావిత్రిబాయి పూలే, అంబేద్కర్, రమాబాయి, పెరియార్, కాన్షీరాం వంటి మహనీయుల సమానత్వం, విద్య, స్వాభిమానం, సామాజిక న్యాయం కోసం సాగిన పోరాటాల స్ఫూర్తిని విద్యార్థి రాజకీయాల్లో ముందుకు తీసుకెళ్లడం బీఎస్ఎఫ్ తన రాజకీయ లక్ష్యంగా పేర్కొంది. బహుజన భావజాలాన్ని క్యాంపస్‌లో విస్తృతంగా చర్చకు తీసుకురావడంతో పాటు విద్యార్థుల వాస్తవ సమస్యలపై కార్యాచరణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపింది. ఫెలోషిప్‌లు, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందేలా కృషి చేయడం, మెస్, క్యాంటీన్ ధరలు అందుబాటులో ఉండేలా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడం, మహిళలు, దివ్యాంగులు సహా అందరికీ సురక్షితమైన సమ్మిళిత క్యాంపస్ కోసం పనిచేయడం తమ ప్రధాన అంశాలని బీఎస్ఎఫ్ తెలిపింది. విద్యార్థులకు జవాబుదారీతనంతో పనిచేసేలా బహిరంగ సమావేశాలు నిర్వహించి సమస్యలను నేరుగా పరిష్కార ప్రక్రియలోకి తీసుకెళ్లాలని పేర్కొంది. సెప్టెంబరు 28న జరిగే ఎన్నికల్లో స్నేహ వంకుడోతు బీఎస్ఎఫ్ తరపున జనరల్




సెక్రెటరీ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బహుజన విద్యార్థుల స్వయంప్రతిపత్తి, సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులపై బీఎస్ఎఫ్ తన ఎన్నికల వైఖరిని విద్యార్థుల ముందుంచింది.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం, లడ్డూ వేలం

- **రూ.38,001కు తొలి లడ్డూను సొంతం చేసుకున్న చింతకింది శేఖర్**
- **రూ.31,001కు రెండో లడ్డూను దక్కించుకున్న కొండే గణేష్**
- **రూ.21,501కు వినాయకుడి కలశం కైవసం చేసుకున్న గొడుగు ఆంజనేయులు...**
- **గణపతి మొదటి శాలువాను రూ.11,127కు మంగ శంకర్ (ఏ ఎస్ ఎస్ జి) కైవసం చేసుకోగా రెండవ శాలువాను రూ.5,501కు కానుగు అనంతయ్య చేజిక్కించుకున్నారు...**



**షాద్‌నగర్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని వినాయక మండపంలో 12 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు స్వామివారి లడ్డూలు, శాలువాలకు వేలం పాట నిర్వహించారు. వేలం పాటకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది.వేలం పాటలో మొదటి లడ్డూను రూ.38,001కు చింతకింది శేఖర్, రెండో లడ్డూను రూ.31,001కు కొండే గణేష్ సొంతం చేసుకున్నారు. అలాగే వినాయకుడి కలశాన్ని రూ.21,501కు గొడుగు ఆంజనేయులు దక్కించుకున్నారు.ఇక గణపతి మొదటి శాలువాను సాయిబాబా కాలనీ గౌరవ అధ్యక్షుడు మంగ శంకర్ (ఏ ఎస్ ఎస్



జి) రూ.11,127కు కైవసం చేసుకోగా.. రెండో శాలువాను రూ.5,501కు కానుగు అనంతయ్య కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు,i బంధుమిత్రులు చెట్ల సత్తయ్య, మంగ వెంకటేష్, అందె పైలయ్య, కానుగు అనంతయ్య, నలమోని బిక్షపతి, మంగ శేఖర్, గోనెల అంజయ్య, భూషం శీను తదితరులతో పాటు షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్, 14వ వార్డు కౌన్సిలర్ అందె మోహన్ పాల్గొన్నారు.ముదిరాజ్ సంఘం సభ్యులు వేలం ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. లడ్డూలు, శాలువాలు, కలశాన్ని కైవసం చేసుకున్న భక్తుల కుటుంబాలకు గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తూ విజేతలను అభినందించారు.

# భవన రుషి కాలనీలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :**

మైలార్ దేవ్ పల్లి విభాగ పరిధిలోని భవన రుషి కాలనీ శ్రీ మార్కండేయ పద్మశాలి సంస్థ భవనంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి కుల బంధువులు నివాళులు అర్పించిన తరువాత తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు ఏర్వ సత్యనారాయణ, తెలంగాణ పద్మశాలి సంఘం కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కుల కోసం, పేద, బలహీన వర్గాల అభివృద్ధి కోసం జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని, సమాజంలో సమానత్వం, స్వాభిమానం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, ఆయన ఆశయాలు, ఆదర్శాలు మనందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయాల సాధనకు మనమందరం కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం నాయకులు రాపోలు సత్తయ్య, దొంత రాజు, బండారి యాదగిరి, బిర్రు రాధాకృష్ణ, మునిగపాటి విష్ణు, కొంపల్లి



జగదీష్, సామల యాదయ్య, రెబ్బ ప్రవీణ్ కుమార్, నోముల శేఖర్, కోట శ్యామ్ కుమార్, ఏర్వ కుమారస్వామి, విడెం రమేష్, శిరందాస్ నరేందర్, శిరందాస్ ప్రభాకర్, మల్లేష్, పులి లక్ష్మణ్ ప్రసాద్, చేనేత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

- కోదాడలో ఘనంగా 111వ జయంతి వేడుకలు





**సూర్యాపేట , సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** జాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ సాధన కోసం నిరంతరం పోరాడిన త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పద్మశాలి సేవా సంఘం నాయకులు అన్నారు. ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి పద్మశాలి సేవా సంఘం కోదాడ నియోజక వర్గ అధ్యక్షుడు కొంగర నరసింహారావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుమారు 400 మందికి అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ తన మంత్రి పదవిని సైతం త్యాగం చేశారని గుర్తు చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో 96 ఏళ్ల వయసులో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేపట్టి తెలంగాణ ఆకాంక్షను బలంగా వినిపించారని పేర్కొన్నారు.అదేవి ధంగా చేనేత రంగానికి అండగా నిలిచి, సహకార సంఘాల వ్యవస్థకు పునాది వేసిన ఆయనను చేనేత జాతిపితగా గుర్తించారని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న పుర స్కారాన్ని ప్రకటించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో సంగిశెట్టి గోపాల్, గొర్రె రాజేష్, రుద్ర నాగలక్ష్మి , అన బత్తుల వేణు, నక్క చంద్రం, గోలి నాగరాజు, పంతంగి నరేష్, పెండిప్రోలు శ్రీనివాసరావు, కొండ వీరభద్రం, రాపోలు శ్రీనివాస్, దేవర శెట్టి సైదులు, యలగందుల నరసింహారావు, నాగుల్, పరుశురాములు, కొండ శ్రీనివాస రావు, యలగందుల రాఘవయ్య, నక్క గోపి, యామిని, శీను, వనం వెంకటేశ్వర్లు, శ్రీనివా సరావు, జిలా వీరభద్రం, నక్క రాము, దీకొండ సురేష్, గూడూరి కుమార్, రచ్చ రామచంద్రయ్య, చిట్టిప్రోలు కనకయ్య, నక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జోన్ చైర్మన్ కే సి జి ఎఫ్ కొదుమూరి





**నేటి శుభోదయ :** మోహన్రావు నిర్వహించిన జోన్ సోషల్ అంగరంగ వైభవంగా ఖమ్మం శ్రీ సీతారామ మందిరంలో ఘనంగా నిర్వహించారు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డివి 106 ఏ రీజియన్ 5 జోన్ 2 మోహన్ జయశ్రీల సేవా పుర స్కారాలు కార్యక్రమం నకు ఇంటర్నేషనల్ డైరెక్టర్ గుమ్మ డవల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా , జోన్ సోషల్ అబ్జర్వర్గా గోళ్ళ రాధాకృష్ణమూర్తి పాల్గొననైనది , ఈ జోన్ సోషల్ లో విసి మామిళ్ళగూడెం ఖమ్మం , విసి వనితామామిళ్లగూడెం ఖమ్మం , విసీ ఓల్డ్ క్లబ్ రోడ్డు ఖమ్మం క్లబ్బుల పిఎస్టిలో సభ్యులు పాల్గొన్నారు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఈవెంట్స్ సంవత్సరం కాలం పాటు సేవా కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమాలు మననం చేసుకొని , క్లబ్బుల పిఎస్టీలు సభ్యులు కోలాహలంగా నృత్యాలతో ఆటపాటలతో కేరింతలతో అట్టహాసంగా విన్నూంతగా , బ్యానర్ ప్రెజెంటేషన్లు నిర్వహించి అహుతులను ఆకర్షించారు క్లబ్ అవార్డులు బెస్ట్ ప్రెసిడెంట్ బెస్ట్ సెక్రెటరీ బెస్ట్ ట్రెజరర్ ఉత్తమ క్లబ్బులను వారి సేవా కార్యక్రమాలతో గుర్తించి మెమెంటోలు అందజేయని అయినది ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు ఇంటర్నే షనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొదుమూరి జగన్నాథం మా శెట్టి వరప్రసాద్ మంకాల మల్లేశం డిస్టిక్ ఇన్చార్జ్ ఎర్రం రామకృష్ణ జోన్ చైర్మన్ బీజాల విశ్వనాథం రీజియన్ సెక్రెటరీ బూర్ల పుల్లారావు తేలు కుంట్ల ఓంకార్ తేలుకుంట్ల ధనంజయ కందిబండ బిక్షమయ్య వెచ్చ రామకృష్ణ కూరా శ్రీనివాస్ కందిబండ వేణు రాయపూడి జయరామ్ ఎడమ కంటి రామారావు కురివెళ్ల గోపాలకృష్ణ రీజియన్ చైర్మన్ దాసా శ్రీనివాసరావు మారేమళ్ళ రామకృష్ణ కుమ్మరకుంట శ్రీనివాస్ భూపతి రావు క్లబ్బుల సభ్యులు బంధు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని జోన్ సోషల్ విజయవంతం చేశారు

# మియాపూర్ డివిజన్ లో ప్రసాద్స్ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం, అభినందనీయం..






**ఖమ్మం, సెప్టెంబర్ 24, నేటి శుభోదయ :** మియాపూర్ డివిజన్ కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక కార్యక్ర మాలు చేపట్టిన ప్రసాద్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ , రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ , మియాపూర్ తాజా మాజి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్. ఆదివారం నాడు జనప్రియ వెస్ట్ సిటీ ఫంక్షన్ హాల్ లొ 20వ ఉచిత మెగా హెల్త్ కార్యక్రమం ప్రసాద్స్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినారు . ఈ ఉచిత క్యాంపు తో ఇప్పటివరకు ఇది 50వ సేవా కార్యక్రమం అని తెలిపారు.ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ,డైరె క్టర్ దోనేపూడి రమాదేవి ,డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన మెగా మెడికల్ క్యాంపులో కార్డియా లజీ క్యాంపు ని రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ ప్రారంభించారు . అలాగే జనరల్ విభాగంలో గైనకాలజీ, కన్ను, డెంటల్, ఆర్థో,క్యాన్సర్ వంటి విభాగాలను మియాపూర్ తాజా మాజి కార్పొరేటర్ ఉప్ప లపాటి శ్రీకాంత్ ప్రారంభించారు, వీరితో డివిజన్ సీనియర్ నాయకులు మాధవరం గోపాల్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మాన్ని జనప్రియ వెస్ట్ సిటీ కాలనీ అధ్యక్షులు సందీప్ రెడ్డి పూర్తి గా పర్యవేక్షించారు, ముఖ్యంగా సందీప్ రెడ్డి ని ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సత్కరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ మేగా హెల్త్ క్యాంపులో అన్ని రకాల ఆరోగ్య పరిక్షలు ఈసీజీ, 2 డి ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బిపి , రక్త పరీక్షలు, డెంటల్, ఐ,అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు . ప్రసాద్స్ ఫౌండేషన్, మెడికవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ మాట్లాడుతూ ఆరోగ్యమే శ్రీరామరక్ష ముందస్తుగా అన్ని ఆరోగ్య పరీక్షలు చేపించి హెల్త్ ఫర్ ఆల్ అనే నినాదంతో మియాపూర్ పరిసర ప్రాంతాల్లో చక్కటి సమాజ సేవ చేస్తున్న ప్రసాద్ ఫౌండేషన్ ఒక ఉదాహరణ అని వారి సేవలనుకొనియాడారు . ఈ సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ వారు చేస్తు న్నటువంటి పలు సామాజిక కార్యక్రమాలు విద్యార్థులకు బుక్స్ , అనాథాశ్రమాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ పంపిణీ , కరోనా సమయం లో నిత్యావసర వస్తువులు, స్వైన్ ఫ్లూ మందులు, కరోనా వ్యాక్సిన్స్, స్కూల్లో ఉచిత ఎగ్జామ్ కిట్లు, మహిళా సాధికారత కోసం కుట్టు మిషన్ లు, వెట్ గ్రైండర్స్, తోపుడు బళ్లు, గొడుగులు, తోపుడు బళ్లకు సోలార్ లైట్స్, వంటి అనేక కార్యక్రమాలతో విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ . కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు డి. వినోద్ చౌదరి ,ఎంఆర్కె చౌదరి , శ్రీ కాంత్, శ్రీను చౌదరి, బాలు, చిన్నా,పెద్దబాబు , భాష , రవి, తులసి, యశ్వంత్,సుబ్బారావు, పెద్ద సంఖ్య లొ మహిళలు , మరియు పురుషులు పాల్గొన్నారు. మొత్తం 206 మంది ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు. ఈ ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, పరీక్షలు నిర్వహిం చిన హాస్పిటల్ వైద్యులు, సిబ్బందికి, అసోసి యేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇక్కడ ఉన్న అసోసియేషన్ సభ్యులకు మీకు ఎలాంటి అవసరం వచ్చినా మేము అందుబాటులో ఉంటామని, మీకు ఎప్పుడు సమయం కావాలన్నా మీ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు అని ఆయన తెలిపారు.

# పిట్టలగూడెం గ్రామంలో వికసిత్ గ్రామపం చాయతీ ప్లాన్ గ్రామసభ నిర్వహణ.



**గుర్రంపోడు, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** వి బి జి ఆర్ ఏ ఎం జి పథకంలో భాగంగా గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు వికసిత్ గ్రామపంచా యతీ మొదటి గ్రామస భను పిట్టలగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి అభివృద్ధికి అవసరమైన పలు కీలక అంశాలపై గ్రామస్తులతో విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు.గ్రామం సక్రమంగా అభివృద్ధి చెందాలంటే స్థానిక ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని గ్రామసభ అభిప్రాయపడింది.గ్రామంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సహజ వనరులు,మౌలిక సదుపాయాల స్థితిగతులు, ప్రస్తుతం ఎదురవుతున్న లోటుపాట్లు మరియు భవిష్యత్తు అవసరాలను సమగ్రంగా సేకరించాలని నిర్ణయించారు.గ్రామస్తుల సహకారంతో గుర్తించిన ప్రణాళికలు,ప్రతిపాదనలన్నింటినీ 'వికసిత్ గ్రామపంచాయతీ ప్లాన్ 'లో చేర్చి, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేలా చర్యలు చేపడతా మని సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ అంబేద్కర్, పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు,ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు మాజీ చైర్ పర్సన్ కీ.శే. రాగం సుజాత యాదవ్ కార్యక్రమం..





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** నల్లగండ్ల లోని వర్టెక్స్ కింగ్ స్టన్ పార్క్ విల్లాస్ క్లబ్ హౌస్ లో కీ.శే. రాగం సుజాత యాదవ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన పెద్దలకు బియ్యం ఇవ్వడం, దేవాలయంలో గంట కట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, ప్రముఖ వ్యాపారవేత్తలు శేరిలింగంపల్లి మరియు తదితర ప్రాంతాల నుండి విచ్చేసిన సీనియర్ నాయకులు, పుర ప్రముఖులు, వేలాది మంది ప్రజలు హాజర య్యారు.ముందుగా అందరూ కీ.శే. రాగం సుజాత యాదవ్ చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం సభా అధ్యక్షులు మాట్లాడుతూ... రాగం వారి ఇంట తీరని విషాదం నెలకొందని, మే 9, 1996 నుండి 30 ఏళ్లకు పైగా రాగం నాగేందర్ యాదవ్ జీవితంలో, ప్రజా సేవలో తోడుగా నిలిచిన రాగం సుజాత యాదవ్ ఇక లేకపోవడం తీరని లోటన్నారు. కౌన్సిలర్ గా (2000–2005), రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్ పర్సన్ గా రెండు పర్యాయాలు సేవలం దించి, మహిళల ఆర్థిక ఎదుగుదల కోసం కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన గొప్ప సేవా మూర్తి అని కొనియాడారు. నువ్వు లేని లోటు మాటల్లో చెప్పలేను నీ జ్ఞాపకాలతోనే ఇక నా మిగిలిన ప్రయాణం.. మీ కోరిక మేరకు ఇక నా జీవితం ప్రజా సేవకే అంకితం.. అని రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని మన సంప్రదాయం ప్రకారం పెద్దలకు బియ్యం ఇవ్వడం, దేవాలయంలో గంట కట్టే కార్యక్రమాలను నిర్వహించడం జరి గిందన్నారు. పెద్దల దీవెనలు ఆమె ఆత్మకు శాంతిని చేకూరుస్తాయని తెలిపారు.అనం తరం విచ్చేసిన వారందరూ భోజనం స్వీక రించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసి, తమ ఆత్మీయురాలికి నివాళులు అర్పించి, తమ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, తది తరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉల్లాస్ - నవ భారత సాక్షరతా మూల్యాంకన పరీక్ష'ను నిర్వహించిన మహిళా సమైక్య కంప్యూటర్ ఆపరేటర్ సంధ్యారాణి..



**గుర్రంపోడు, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** గుర్రంపోడు మండల పరిధిలోని పిట్టల గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళా సమైక్య (వెలుగు) ఆధ్వర్యంలో ఆదివారం 'ఉల్లాస్ – నవ భారత సాక్షరతా మూల్యాంకన పరీ క్ష'ను విజయవంతంగా నిర్వ హించారు. మండల మహిళా సమైక్య కంప్యూటర్ ఆపరేటర్ పాలడుగు సంధ్యారాణి స్వయంగా హాజరై పరీక్షా నిర్వహణ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పిట్టలగూడెం గ్రామ సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుష్మాంజలి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, మూల్యాంకన పరీక్ష జరుగుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. దేశంలో నిరక్షరా స్యతను నిర్మూలించి, సాక్షరతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'ఉల్లాస్ – నవ భారత సాక్షరతా కార్యక్రమం' ఎంతో అభినందనీయమన్నారు. బడికి దూరమైన వారికి, చదువు రాని వయోజనులకు ప్రాథమిక అక్షరాస్యతతో పాటు సంఖ్యా శాస్త్రం (లెక్కలు), నిత్య జీవితంలో ఉపయోగపడే జీవన నైపుణ్యాలను అందించడం ఈ మూల్యాంకన పరీక్ష ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలు అక్షరాస్యత సాధించడమే కాకుండా, నూతన నైపుణ్యాలను పెంపొందించుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ఆపరేటర్ పాలడుగు సంధ్యారాణి, గ్రామ సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి, కార్యదర్శి సుష్మాంజలి, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నందిపేట్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి ఉత్సవాలు



**నిజామాబాద్ , సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు,స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది,పద్మశాలిల ముద్దుబిడ్డ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా నందిపేట పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలిన వ్యక్తి,బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తిగా వారు కొనియాడారు..ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి అధ్యక్షులు చందన్ గంగాధర్,మాన్పూర్ భూమేష్,బొడ్డు రాజశేఖర్,బాల గంగాధర్,తిరుమల జనార్ధన్,చిల్మెల విట్టల్,హనుమాన్లు,దంతాల ఆనంద్,తాళ్ల ప్రకాష్,చింత శ్రీనివాస్,సాగర్,శ్రీను,తాల్ల ధర్మపురి,సుధాకర్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఆర్ చౌరస్తాలో పెరుగుతున్న ట్రాఫిక్.. పరిష్కారం ఎప్పుడో?



**వికారాబాద్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** వికారాబాద్: పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఒకటైన బీజేఆర్ చౌరస్తాలో రోజు రోజుకూ ట్రాఫిక్ సమస్య తీవ్రత పెరుగుతోంది. వాహనాల రద్దీతో తరచూ ఇబ్బందులు ఎదురవుతుండటంతో పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎన్టీఆర్ చౌరస్తాలో గతంలో తీవ్రంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకుని విగ్రహాన్ని కొద్దిగా మార్పుచేసినారు అనంతరం కొంత మేర పరిస్థితి మెరుగుపడినా, అక్కడ ఇప్పటికీ సిగ్నల్ వ్యవస్థ, డివైడర్ వంటి మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు కాలేదు.ప్రస్తుతం బీజేఆర్ చౌరస్తా వద్ద వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ నియంత్రణ ప్రధాన సమస్యగా మారింది. ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. బీజేఆర్ చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టి, భవిష్యత్‌లో రద్దీ పెరగకుండా ముందస్తు ప్రణాళికతో అభివృద్ధి చేయాలని వికారాబాద్ వాసులు కోరుతున్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి :మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్, సెప్టెంబర్27, నేటి శుభోదయ :** వికారాబాద్: జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించడంతో పాటు జర్నలిస్టులకు మెరుగైన ఆరోగ్య భద్రత కల్పించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రభుత్వాన్ని కోరారు. వికారాబాద్ పట్టణంలోని శివ కేశవ విందు ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు.జర్నలిస్టుల సంక్షేమానికి గత ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై సమీక్ష జరగాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులకు మెరుగైన వైద్య సదుపాయాలతో పాటు ఆరోగ్య కార్డులు అందించాలని కోరారు. గతంలో జర్నలిస్టులకు రెండు పడక గదుల ఇళ్లు అందించిన నేపథ్యంలో, ప్రస్తుతం స్థలాలు లేదా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను ప్రభుత్వం గుర్తించి సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు.

# మరోసారి సత్తా చాటిన ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్

- ఇబ్రహీంపట్నం జోనల్ లెవెల్ ఓరల్ ఛాంపియన్స్ ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్
- చదువులతో పాటు క్రీడలలో రాణిస్తున్న విద్యార్థులకు అభినందనలు ప్రిన్సిపాల్ బాలాజీ
- జాతీయస్థాయి కబడ్డీ,హ్యాండ్ బాల్, లో గోల్డ్ మెడల్ లు సాధించిన మా క్రీడాకారులు పిడి వినయ్ కుమార్



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం మండలం లో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ లో ఉన్న విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తున్నారు. గత ఐదు సంవత్సరాల నుండి ఇబ్రహీంపట్నం జోనల్ లెవెల్ లో ఛాంపియన్స్ గా నిలుస్తూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారు.కబడ్డీ,ఖో ఖో,వాలీబాల్, హ్యాండ్ బాల్,నెట్ బాల్, క్రికెట్,అథ్లెటిక్స్ లో జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో అద్భుతమైనటువంటి ప్రదర్శన కనబరిచి నా క్రీడాకారులు చందు, చరణ్, సిద్దు గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా పిడి వినయ్ కుమార్ మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం విజయాల బాటలో ముందు నడుస్తున్న అనేక సార్లు జిల్లాస్థాయిలో మొదటి బహుమతులు సాధించిన ఘనత మాకుంది. నా లక్ష్యం విద్యార్థులను ఒలంపిక్స్ లో గోల్ మెడల్ సాధించడం, క్రీడలలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి అద్భుతమైన ఫలితాలను సాధించడానికి నా ప్రయత్నం ఎప్పటికీ ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.ప్రిన్సిపల్ బాలాజీ మాట్లాడుతూ,మా విద్యార్థులు చదువులలో జేఈఈ ఐ ఐ టి అడ్వాన్స్ లో మా ఇద్దరు విద్యార్థులు సీట్లు సాధించినారు.విద్యార్థులు చదువులతోపాటు క్రీడలలో కూడా రాణిస్తున్నాము. పదవ తరగతి ఇంటర్ ఫలితాలలో 100% ఉత్తీర్ణత




సాధించాము భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తపరిచారు.విద్యార్థులలో భావి భవిత పౌరులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని ఈ సందర్భంగా తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నాం.

- ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి
- అభివృద్ధి సంక్షేమం ఎ జెండాతో ప్రజా ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణ
- ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆంబోత్ తండా సర్పంచ్ రాణి శ్రీనివాస్





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** మంచాల మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజాప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ ఎజెండాతో చేస్తున్న కార్యక్రమాల వల్ల కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆదరణ లభిస్తుందని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.ఆదివారం మంచాల మండలం ఆంబోత్ తండా సర్పంచ్ రాణి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రఘునాయక్ తో 150మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని గ్రామాల్లో గతంలో ఏనాడు జరగని అభివృద్ధి రెండున్నర సంవత్సరాల్లో జరిగిందని మారుమూల ప్రాంతాల్లోని తండాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతీ ఒక్క కార్యకర్తకు అండగా ఉంటామని తగిన గౌరవం కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్ నాయక్.మంచాల పిఎసిఎస్ చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి.డిసిసి అధికార ప్రతినిధి బైరిక రమాకాంత్ రెడ్డి,చీమల జంగయ్య యాదవ్ ,మంగశ్రీనివాస్ నాయక్, గోరె వీరేష్ గౌడ్ ,లింగంపల్లి సర్పంచ్ సంజీవ రెడ్డి,పెర్క మూర్తి ,బద్దుల కుమార్ ,లక్ష్మా నాయక్ ,బద్దుల బాలయ్య, గుడిమల్ల చంద్రయ్య ,వట్టి యాదయ్య ఏర్పుల సంజీవ లాలూ నాయక్ బూరుగు ఐలేష్ యాదవ్ మిద్దె రమేష్ కసరమోని రాజేష్ యాదవ్ చిందం ఐలయ్య రాజు నాయక్ బద్దు నాయక్ ఫకీరా తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో ఆంబోత్ తండా సర్పంచ్ రాణి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ రఘు నాయక్ తో పాటు వార్డు సభ్యులు హరి మౌనిక చందర్ సీనియర్ నాయకులు ,బిచ్య నాయక్ రాములు,భాను ,హరిలాల్ ,హనుమంతు ,కుమార్, శ్రీరాములు ,నంద, దేవదర్ ,గోపాల్ చిన్నా రవి ,రాజు ,కిషన్ ,సాలా జిన్ను ,విజయా జ్యోతి ,బుజ్జి ,సునీత రజిత ,సురేష్ ,రఘు పండు ,శంకర్ ,నాగ రాజు ,జబ్బర్, శ్యామల,బిక్షపతి,దుధ్య భీమ,కిరణ్ ,నితిన్ మహేష్ ,ప్రవీణ్ ,విజయ్ ,కిషోర్ ,తరుణ్ ,రాజు తదితర 150 మంది కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- భూసేకరణ, టెండర్లలో జాప్యం లేకుండా పనులు ప్రారంభించాలి: దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టిన టైర్-2, టైర్-3 అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పురోగతిపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు.భూసేకరణ, టెండర్ల ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టి, పనులను క్షేత్రస్థాయిలో వెంటనే ప్రారంభించాలని శైలజా రామయ్యర్ సూచించారు. పుష్కరాల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అంకిత్ భద్రాచలంలో గోదావరి పుష్కరాల కోసం చేపట్టిన పుష్కర ఘాట్లు, ఆలయాల అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. రహదారుల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధితో పాటు భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చేపడుతున్న చర్యలను వివరించారు.భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అవసరమైన భూమిని సంబంధిత శాఖలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను ఎలాంటి జాప్యం లేకుండా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, అన్ని శాఖల సమన్వయంతో గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామనీ ఆయన వెల్లడించారు.

# యువత ఆరోగ్యమే మనకుగర్వకారణం

**నిజామాబాద్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,మేరా యువభారత్ సంయుక్త ఆధ్వర్యంలో నశాముక్త యువ సేవ భారత్ 100 ఆదివారాల కార్యక్రమంలో భాగంగా రెండవ ఆదివారం "నా ఆరోగ్యమే నా గర్వకారణం" అనే నినాదంతో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు హాజరయ్యారు.ముందుగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మేరా యువభారత్ నశాముక్త భారత అభియాన్ పురస్కరించుకొని సంతకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....యువత వారి వ్యక్తిగత జీవితాన్ని మత్తు పదార్థాలకు బానిసలై కోల్పోతున్నారని ఏ సందర్భంలోనైనా ఎటువంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని అన్నారు.మత్తు పదార్థాలు లేని భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములమై కట్టుబడి ఉండాలని,అంతేకాకుండా ప్రతి ఒక్కరి కుటుంబం స్నేహితులు బంధువులు పొరుగువారు అందరూ మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.వికసిత భారత్ కోసం నషాముక్త యువత అనే సంకల్పాన్ని నెరవేర్చడంలో ప్రతి ఒక్కరి సహకారాన్ని అందించాలని కోరారు.ప్రతి ఒక్కరూ జీవితంలో ఉత్తమ నైతిక విలువలను పాటిస్తూ మత్తు పదారాలు లేని జీవితాన్ని గడపాలని సమాజంలోని ప్రతి ఒక్కరికి అవగాహన కలిగిస్తూ చైతన్యవంతమైన సాధికారత కలిగిన,నశాముక్త భారత దేశ నిర్మాణానికి నిరంతరం కృషి చేయాలని డ్రగ్స్ రహిత భారతదేశం కోసం పాటుపడాలన్నారు.ముఖ్యంగా ప్రొఫెషనల్ కాలేజీలు,ఇంజనీరింగ్ కళాశాలలో యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు ప్రతిరోజు వారిని గమనిస్తూ ఉండాలన్నారు.అదేవిధంగా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో నషాముక్త యువ ఫర్ వికసితభారత్ సంకల్పబియాన్ పై విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డిఎంహెచ్ఓ డాక్టర్ బి.రాజశ్రీ మాట్లాడుతూ....యువత కోసం 100 ఆదివారాలు ప్రత్యేకంగా పని చేయడం జరుగుతుందని,ఈ సందర్భంగా ఇక్కడికి వచ్చిన యువతకు అందరికీ సాధారణ ఆరోగ్య పరీక్షలు, బిఎంఐ లెక్కించడం,హైటు,వెయిట్,బిపి నిర్ధారణ పరీక్షలు,టీబీ ఎంబీఏ నిక్షయమిత్ర నమోదు,ఎక్స్రేపరీక్షలు,రక్త పరీక్షలు,నశాముక్తభారత పై మానసిక వ్యాధులపై అవగాహన కౌన్సిలింగ్ నిర్వహించామని అన్నారు.అదేవిధంగా మానసిక వ్యాధులు ఉన్నవారు టోల్ ఫ్రీ నెంబర్ 14416కు కాల్ చేసి జిల్లా సైకియాట్రిస్ట్ ద్వారా సలహాలు సూచనలు చికిత్స పొందాలని తెలియజేశారు.ఈ సందర్భంగా మానసిక వ్యాధుల నిపుణులు డాక్టర్ విశాల్ మాట్లాడుతూ..యువత భారతదేశానికి భవిష్యత్ తరాలకు గర్వకారణం అని ప్రపంచంలో ఏ దేశంలో లేనంత యువత భారతదేశంలో ఉన్నారని వీరి ద్వారానే భవిష్యత్తులో భారతదేశం అభివృద్ధి పదం వైపు నడుస్తుందన్నారు.పక్కన తీవ్రవాద దేశాల నుండి భారతదేశంలోకి యువతను మత్తుకు బానిస చేసేలాగా మత్తు పదార్థాలను గంజాయిని భారత దేశంలోకి రహస్యంగా చేరవేస్తున్నారని ప్రతి ఒక్క యువత అప్రమత్తంగా ఉండి మత్తు పదార్థాలకు గంజాయికి బానిస కాకుండా ఉండాలన్నారు.స్మోకింగ్ డ్రింకింగ్ మత్తు పదార్థాలు డ్రగ్స్ ఆల్కహాల్ లాంటి వ్యసనాలకు బానిసలైన ఎవ్వరైనా జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నిర్వహించే డి అడిక్షన్ సెంటర్ కి రిఫర్ చేయాలని ఉచిత చికిత్స అందిస్తున్నామని దీన్ని అందరూ ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.మేరా యువభారత్ జిల్లాలో నిర్వహించే కార్యక్రమాలపై మేరా యువ భారత్ జిల్లా అధికారి రమేష్ తెలియజేశారు.నశాముక్త భారత అవగాహన కార్యక్రమం అనంతరం127 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా రక్త పరీక్షలు 69 మందికి,బిపి,షుగర్ పరీక్షలు 98



మందికి,ఎక్స్రేపరీక్షలు 20 మంది విద్యార్థులకు,టీబీ ఎంబీఏ లో భాగంగా నిశ్చయిమిత్ర నమోదు 66 మంది విద్యార్థులు అయ్యారు.విద్యార్థులందరికీ నశముక్త భారత్,మానసిక వ్యాధుల పై అవగాహన కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరెంటెంట్ డాకర్ రాములు,ఐఎంఎ అధ్యక్షులు సైకియాట్రిక్ హెచ్ఓడి డాక్టర్ విశాల్,మేరా యువభారత్ జిల్లా అధికారి రమేష్,జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ సికందర్ నాయక్,ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకన్న,డిటిసిఓ డాక్టర్ దేవి నాగేశ్వరి,ఆర్బిఎస్కే కోఆర్డినేటర్ డాక్టర్ నవ్య,ఎయిడ్స్ అండ్ లెప్రసీ మేడికల్ అధికారి డాక్టర్ భార్గవి,డిప్యూటీ డెమో దుర్గారావు,డిహెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు,డిపిఓ విశాల, ఎస్సీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థినిలు,ఎస్సీ,బీసీ బాయ్స్ హాస్టల్ విద్యార్థులు,వివిధ స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శంబాజీ యూత్ వినాయకుడి శోభాయాత్ర

- **బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజార్ బిక్షపతి**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేట్ గ్రామంలో శంబాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజార్ బిక్షపతి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయకునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆటపాటలతో భజన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు అదేవిధంగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ,ఎక్క మహేందర్ ,శ్రీకర్ ,సాయి, శ్రీకాంత్ నగేష్ ,కే మహేందర్ ,బి సతీష్ ఈ శ్రీనివాస్ ,ఏ సాయి,కార్తీక్ యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహ ప్రతిష్టాపన నుండి నిమజ్జనం వరకు సహకరించిన ప్రతీఒక్కరికి కృతజ్ఞతలు: పోలీస్ కమిషనర్



**నిజామాబాద్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలో నిజామాబాద్, ఆ ర్మూర్, బోధన్ డివిజన్ ల పరిధిలో గణేష్ విగ్రహ ప్రతీష్టాపన నుండి నిమజ్జనం వరకు పండుగ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవడం జరిగింది.నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలో 5811 గణేష్ విగ్రహాలు ప్రతిష్టించడం జరిగింది.ప్రతిష్టాపన అనంతరం భక్తులందరూ సాంప్రదాయం ప్రకారం 9,11 రోజుల పాటు మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తదుపరి నిమజ్జనం చేయడం జరిగింది.దీనికి అన్ని మతాల ప్రజలు స్వచ్ఛందంగా సహకరించుకొని జయప్రదం చేయడం జరిగింది.నిమజ్జనం కోసం ప్రత్యేకంగా బాసర బ్రిడ్జి వద్ద కూడా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.బాసర,ఉమ్మెడ ఇవి కాకుండా మిగితా చాలా ప్రదేశాలలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి వేడుకలు ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల ప్రతీష్టాపన,నిమజ్జనం వేడుకలు అన్నింటికి సార్వజనిక్ గణేష్ మండలి,విగ్రహ గణేష్ కమిటీలు,మజీద్ కమిటీలు,అన్నిమతాల ప్రజలు,ప్రతీ ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించడం జరిగింది.అదే విధంగా వివిధ శాఖల అధికారులు,సిబ్బంది,ప్రత్యేకంగా రెవెన్యూశాఖ,గ్రామ పంచాయతి,మున్సిపాలిటి,అబ్కారీ శాఖ,ఫైర్ సర్వీస్,ఎన్.సి.సి,ఎన్.ఎస్.ఎస్,గజ ఈతగాళ్లు అందరూ వారి సేవలను అందించడం జరిగింది.పత్రిక ప్రతినిధులు ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా సిబ్బంది అందరూ కూడా సహకరించడం జరిగింది.ఈ శుభ సందర్భంలో ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు,అభినందనలు తెలుపుతున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలవడం జరిగింది.

# వర్షాల నేపథ్యంలో 24 గంటలూ కంట్రోల్ రూమ్ అందుబాటులో: కలెక్టర్ అంకిత్.

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. రానున్న ఐదు రోజుల పాటు వర్ష సూచనలు ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.వర్షాలు, వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఐడీఓసీలో 24 గంటలూ పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఐడీఓసీలోని జి–19 గదిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08744–241950 నంబర్‌తో 24×7 అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.వివిధ శాఖలకు చెందిన సిబ్బందిని మూడు షిఫ్టుల్లో విధుల్లో నియమించి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అత్యవసర సమాచారాన్ని వెంటనే సంబంధిత అధికారులకు చేరవేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి ఫోన్ కాల్‌ను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, సమస్య వివరాలను సంబంధిత శాఖ అధికారులకు వెంటనే తెలియజేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని




సిబ్బందిని ఆదేశించారు.వర్షాలు, వరదల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. వర్షాలు, వరదలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 08744–241950 కంట్రోల్ రూమ్ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కలెక్టర్ అంకిత్ కోరారు.

# బడంగ్‌పేట్‌లో కొనసాగుతున్న ఆర్‌ఎస్‌బీ ఫ్యాక్టరీ అవుట్‌లెట్ ఎగ్జిబిషన్ సేల్ఆకట్టుకుంటున్న ప్రత్యేక ఆఫర్లు



**బడంపేట్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** బడంగ్‌పేట్ పరిధి సీకేఆర్ అండ్ కేటీఆర్ కన్వెన్షన్ హాల్‌లో ప్రతిష్ఠాత్మక 'ఆర్‌ఎస్‌బీ ఫ్యాక్టరీ అవుట్‌లెట్ ఎగ్జిబిషన్ సేల్' శనివారం ప్రారంభమై ఘనంగా కొనసాగుతుంది. ఆదివారం ప్రముఖ సినీ నటి పాయల్ రాజ్‌పుత్ ముఖ్య అతిథిగా హాజరై ఈ మెగా ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. అనంతరం నిర్వాహకులతో కలిసి స్టాళ్లను సందర్శించి, పలు రకాల వస్త్ర డిజైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సినీ నటి పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ, హోల్‌సేల్ ధరలకే నాణ్యమైన వస్త్రాలను నేరుగా వినియోగదారుల ముంగిటకు తీసుకురావడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఒకే వేదిక కింద పురుషులు, మహిళలు మరియు పిల్లలకు అవసరమైన సరికొత్త ఫ్యాషన్ కలెక్షన్స్ అందుబాటులో ఉండటం కొనుగోలుదారులకు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. దసరా, దీపావళి పండుగల సీజన్ దృష్ట్యా సామాన్యులకు సైతం అందుబాటు ధరల్లో బ్రాండెడ్ దుస్తులు లభిస్తున్నాయని, ప్రత్యేకించి షర్టులతో పాటు పలు రకాల దుస్తులపై అద్భుతమైన తగ్గింపు ఆఫర్లు ఉన్నాయని తెలిపారు. ఈ అరుదైన అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. సెప్టెంబర్ 26వ తేదీ నుండి అక్టోబర్ 5వ తేదీ వరకు కొనసాగే ఈ సేల్‌లో మెన్స్ వేర్, ఉమెన్స్ వేర్, కిడ్స్ వేర్‌లకు సంబంధించి భారీ రాయితీలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హోల్‌సేల్ రేట్లకే నేరుగా ఫ్యాక్టరీ ధరలతో ఉత్పత్తులను అందిస్తున్నట్లు చెప్పారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ నిర్వాహకులు, పలువురు ప్రముఖులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి : ఎంపీడీవో సంకీర్త్.

**పినపాక, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయం నందు నేడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు జరగబోవు ప్రజావాణి కార్యక్రమానికి అన్ని రకాల ప్రభుత్వ శాఖల నుంచి అధికారులు తప్పకుండా హాజరు కావాలని,ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని అధికారులకు సూచించారు.ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలనే ఆశతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తుంటారని, అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వంపై నమ్మకం పెరిగేలా అధికారులు పనిచేయాలని తెలిపారు.ప్రజల



నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని, పరిష్కారం కాని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.అధికారులు సకాలంలో హాజరై ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడంలో చొరవ చూపాలని కోరారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయడమే ప్రజావాణి ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

## ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ఆధ్వర్యంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసారమైన 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి వీక్షించారు.ఈ సందర్భంగా దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, యువత, స్వచ్ఛత, ఆత్మనిర్భర్ భారత్ తదితర అంశాలపై ప్రధాన మంత్రి గారి సందేశాన్ని ఆసక్తిగా ఆలకించారు. ప్రజలను చైతన్యపరిచే, దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే 'మన్ కీ బాత్' కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, హై కోర్ట్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మధు సుధన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోవిందా చారి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- ఆయన విగ్రహ చౌరస్తాకు బాపూజీ పేరు నామకరణం
- పాఠ్యపుస్తకాల్లో బాపూజీ జీవిత చరిత్రను చేర్చాలని డిమాండ్



**గజ్వేల్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొల్లిబొత్తుల దేవదాస్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు స్వర్గం రాజేశం, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని, బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విగ్రహ సమూహ ప్రాంతానికి 'ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చౌరస్తా'గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో కొండ లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర అజరామరమైనదని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నాడు తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు బాపూజీ అని వారు గుర్తు చేశారు. ఆయన చేసిన త్యాగాలు, జీవిత చరిత్రను రాబోయే తరాలకు తెలియజేసేలా ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిద్దిపేట జిల్లా ములుగు గ్రామంలో ఏర్పాటు చేసిన హార్టికల్చర్ యూనివర్సిటీకి 'శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ' అని నామకరణం చేసి ఆయనను గౌరవించుకున్న విషయాన్ని నాయకులు గుర్తుచేశారు. అదేవిధంగా త్వరలో వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే విమానాశ్రయానికి కూడా కొండ లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని వారు ప్రస్తుత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ యువత బాపూజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘాల సభ్యులు, యువకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**మంథని, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ జాతిపిత పద్మశాలి ముద్దుబిడ్డ అయినటువంటి ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి వేడుకలను మంథని నియోజకవర్గం కాటారం డివిజన్ కేంద్రంలోని గారేపల్లి చౌరస్తాలో గల ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాబూజీ గారి విగ్రహం వద్ద వారి జయంతి వేడుకలు కాటారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. కాటారం మండలం పద్మశాలి సంఘం అధ్యక్షుడు దోమల సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించన కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు పులి అశోక్, జిల్లా నాయకులు మాచర్ల రాజేందర్, జయశంకర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత, సంఘ సభ్యులు కొండ వెంకటేశ్వర్లు, వలస వెంకటేశ్వర్లు, పల్నాటి బలరాం, దోమల రాజశేఖర్,ఎలుగం సత్యనారాయణ, ఎలగం రవీందర్, సంగం శ్రీనివాస్, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి నాయకులు జనగామ కర్ణాకర్ రావు, పంతగాని సమ్మయ్య, చీమల సందీప్, కొట్టే ప్రభాకర్, చల్ల నారాయణరెడ్డి, దుర్గం తిరుపతి, ఆత్మకూరి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద పేదలకు అన్నదానం

- రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం





**హైదరాబాద్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** బంజారాహిల్స్‌లో ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆస్పత్రి వద్ద చికిత్స కోసం వచ్చిన పేద రోగులు, వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి సుమారు 300 మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందంగా వాలంటీర్లుగా పాల్గొని, స్వయంగా ఆహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందిస్తూ వందలాది మందికి ఆహారం అందించారు. సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.పేద ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు.ఆస్పత్రుల వద్ద చికిత్స కోసం నిరీక్షించే పేద రోగులు, వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగకరంగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. 'రెడీ టూ సర్వ్' ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు, స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు. సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు.

## దళిత జర్నలిస్టుల ఐక్యతతో ప్రజా సమస్యలపై పోరాటం

- ప్రజా సమస్యల పరిష్కారానికి దళిత జర్నలిస్టులు ఏకతాటిపైకి రావాలి
- దళిత జర్నలిస్టుల ఐక్యతే లక్ష్యం: కాపు సీతలక్ష్మి



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** దళిత జర్నలిస్టుల సంక్షేమం, ఐక్యతే లక్ష్యంగా దళిత జర్నలిస్ట్ ఫోరం (డీజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కార్యక్రమాలు అభినందనీయమని భద్రాద్రి కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతలక్ష్మి , టీబీజీకేఎస్ నాయకుడు కాపు కృష్ణ అన్నారు.దళిత జర్నలిస్ట్ ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు తాళ్ల వినోద్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫోరం 11వ ఆవిర్భావ రాష్ట్ర మహాసభల గోడ పోస్టర్‌ను కాపు సీతలక్ష్మి , కాపు కృష్ణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ దళిత జర్నలిస్టులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉంటూ సమాజంలో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.డీజేఎఫ్ 11వ ఆవిర్భావ రాష్ట్ర మహాసభలను అక్టోబర్ 7న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఫోరం ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల దళిత జర్నలిస్ట్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్, జిల్లా జనరల్ సెక్రటరీ అరుణ్ తేజ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లపల్లి రిషి తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పేరుతో మహిళలను మోసం చేసిన దుద్దిళ్ల

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**మంథని, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** మానిఫెస్టో రాసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మహాలక్ష్మి పథకం పేరుతో మహిళా లోకాన్ని మోసం చేశాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం మంథని పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేను మోసం, దగా అని, వాళ్లు అధికారంలోకి రాకముందు ఒకరకంగా అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక రకంగా ఉంటారనేది స్పష్టంగా కన్పిస్తోందన్నారు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎక్కువగా మోసపోయింది మహిళలు, ఆర్టీసీ ఉద్యోగులు, ఆటో కార్మికులేననే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఆనాడు మానిఫెస్టో కమిటి చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ మానిఫెస్టోలో మహాలక్ష్మి పథకం పెట్టి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితమని చెప్పారని, ఈనాడు ఈ పథకాన్ని సక్రమంగా నడిపించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. మహలక్ష్మి అని గొప్ప పేరు పెట్టి బస్సులను తగ్గించి ఎక్స్‌ప్రెస్‌లను తీసివేసి వాటికి డీలక్స్ అని పేరు రాసి డబుల్ చార్జీలు వసూలు చేస్తున్నారని ఆయన వివరించారు. ఆడవాళ్ల ప్రయాణం తగ్గించి వారి అవసరాలకు ఆర్టీసీ బస్సులు దొరకకుండా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. మంథని నుంచి హైదరాబాద్‌కు అనేక ఏండ్లు బస్సులు నడిచేవని, కానీ ఈనాడు హైదరాబాద్, దిల్‌సుఖ్‌నగర్, మియా పూర్ బస్సును రద్దు చేసి కేవలం సిద్దిపేట వరకు నడిపిస్తున్నారని, ఆ బస్సు సిద్దిపేట నుంచి కరీంనగర్ వరకు మూడు ట్రిప్పులు కొట్టి మంథనికి వస్తుందన్నారు. హైదరాబాద్‌కు మహిళలు వెళ్లకుండా చేశారని, ఆడవాళ్లు వెళ్లకుండా కేవలం మగవాళ్లు మాత్రమే వెళ్లేలా బస్సులు నడిపిస్తూ చార్జీలు పెంచి వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు మంథని నుంచి సిద్దిపేటకు బస్సును ప్రత్యేకంగా నడిపించిన దాఖలాలు లేవని, అది ఎవరికి అవసరం లేదన్నారు. కానీ కొత్తగా సిద్దిపేటకు బస్సు నడిపించడం వెనుక పెద్ద కుట్ర ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈనాడు మంథని నుంచి కరీంనగర్ వరకు సమయానికి బస్సులు నడిపించడం లేదని, భద్రాచలం వరకు ఎక్స్‌ప్రెస్ నడిపించే వారని, దానిని లగ్జరీగా మార్చి అక్కడకు మహిళలకు వెళ్లకుండా చేశారన్నారు. మహిళల కోసం బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి ఆ బడ్జెట్ కేటాయించకుండా ఈ బడ్జెట్ మీరే తీసుకురావాలంటూ డీఎంలు కండక్టర్‌పై ఒత్తిడి తీసుకువస్తున్నారని, దీంతో మహిళలను తగ్గించి మగవాళ్లను బస్సుల్లో ఎక్కించుకుని ఎక్కువ వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఫ్రీబస్ పెట్టి కండక్టర్‌లను ఎక్కువ వసూలు చేయమంటే ఎలా చేస్తారో కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలన్నారు. ఈ పథకం పెట్టినప్పటి నుంచి ఇటు కండక్టర్‌లు, అటు డ్రైవర్‌లను అనే విధాలుగా ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కండక్టర్‌లను ఎక్కువ డబ్బులు తీసుకురావాలని, డ్రైవర్‌లను మైలేజీ రావాలంటూ వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మంథని డిపోలో 360మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా కేవలం 190మంది మాత్రమే ఉన్నారని, దీంతో మహిళా ఉద్యోగులు రాత్రి పది గంటల వరకు డ్యూటీ చేసి ఇబ్బందులు పడుతున్నారని ఆయన వాపోయారు. కుటుంబసభ్యులు ఎవరైనా చనిపోయినా లీవ్ ఇవ్వడం లేదని, ఏరియల్స్ కూడా ఇవ్వడం లేదని ఆయన తెలిపారు. ఉద్యోగులు ఏరియల్స్ అడిగితే రిటైర్ట్ అయ్యే వరకు వేచి చూడాలని చెప్తున్నారని ఆయన విమర్శించారు. రిటైర్ట్ అయిన ఉద్యోగులు రోజుకు ఐదు వేల మంది చొప్పున హైదరాబాద్‌లో ధర్నాలు చేసిన స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మంథని ఆర్టీసీబస్టాండ్ దుస్థితి గురించి చెప్తే మంత్రి హుటాహుటీన వచ్చి ఓ పెద్ద ఫౌండేషన్ వేసి వెళ్లిపోయాడే తప్ప ఇక్కడ ఏ మార్పు జరుగడం లేదన్నారు. ఆనాడు తాము అదికారంలో ఉన్నప్పుడు బస్టాండ్‌లో మట్టి పోయించి చదును చేసి అభివృద్ధి చేశామని ఆయన గుర్తు చేశారు. ఇక డిపో పరిస్థితి చూస్తే చిన్న వర్షం పడినా బురదమయమై నడవలేని పరిస్థితి ఉంటుందన్నారు. బస్టాండ్, డిపో తన తండ్రి తీసుకువచ్చాడని పదే పదే చెప్పే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ వాటి అభివృద్ధి గురంచి ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విఫలం అయిందని, ఏదీ అడిగినా మానిఫెస్టో చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ దేనికి జవాబు చెప్పడని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లలు, మహిళలు, విద్యార్థుల గురించి ఏనాడు ఆలోచన చేయని దుద్దిళ్ల శ్రీధర్ పోలీస్ పహారాలో ముందు పది, వెనుక పది కార్లతో వచ్చి వెళ్తుంటాడని, ఎవరైనా అడిగితే వాల్లను పోలీసులతో నోరు మూయించి బెదిరింపులకు గురి చేస్తాడని అన్నారు. మానిఫెస్టో రాసి ఇంత పెద్ద మహిళా లోకాన్ని మోసం చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ వెంటనే కళ్లు తెరిచి మహలక్ష్మి పథకం ద్వారా హైదరాబాద్, మియాపూర్ దిల్‌సుఖ్‌నగర్‌కు ఎక్స్‌ప్రెస్‌లు నడిపించాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రైవర్లు, కండక్లర్‌లను ఇబ్బంది పెట్టే డీఎంకు పనిస్మెంట్ తప్పదని, ప్రజలకు ఆర్టీసీ బస్సులు లేకుండా చేసి ఇబ్బందిపెడితే సహించేది లేదన్నారు. మానిఫెస్టో అమలు కోసం ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని, మంథని ఎమ్మెల్యే ఇప్పటికైనా హైదరాబాద్, భద్రచలం వరక ఎక్స్‌ప్రెస్‌లు నడింపించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాయచూరు మార్కెట్ యార్డులో వికారాబాద్ మార్కెట్ కమిటీ అధ్యయనం

- రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలపై పరిశీలన




**వికారాబాద్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** వికారాబాద్: తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అనుమతితో వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం కర్ణాటకలోని రాయచూరు జిల్లా వ్యవసాయ మార్కెట్ యార్డును అధ్యయన పర్యటనలో భాగంగా సందర్శించింది. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు అక్కడి మార్కెట్ నిర్వహణ, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.రాయచూరు మార్కెట్ యార్డులో కొనసాగుతున్న వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, అమ్మకాలు, మార్కెట్ నిర్వహణ విధానాలు, రైతులకు అందుతున్న సదుపాయాలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.



రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా మార్కెట్ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు. రాయచూరులో అమలు చేస్తున్న విధానాలను పరిశీలించడం ద్వారా వికారాబాద్ మార్కెట్ కమిటీ పరిధిలో రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఉపయోగపడే అంశాలను తెలుసుకున్నామని తెలిపారు.ఈ పర్యటనలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం, పాలకవర్గ సభ్యులు విజేందర్ రెడ్డి, ప్రభాకర్, పాపిరెడ్డి, నాగిరెడ్డి, రాజునాయక్, రమేష్ నాయక్, భీమయ్య, రంగా రెడ్డితో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచయతీల ప్రణాళికలపై అవగాహన సదస్సు.




**పినపాక, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** బయ్యారం క్రాస్ రోడ్ నందు గల జీవిఆర్ ఫంక్షన్ హాల్ నందు నేడు మధ్యాహ్నం రెండు గంటల నుంచి పినపాక, కరకగూడెం, మణుగూరు, అశ్వాపురం మండలాల అధికారులు ప్రజాప్రతినిధులకు వికసిత గ్రామ పంచాయతీ ప్రణాళికల రూపకల్పనల భాగంగా అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుందని పినపాక ఎంపీడీవో కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన వెలువడింది. ఈ అవగాహన సదస్సులో సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు , ఎంపీడీవోలు, ఎంపీవోలు ,ఉపాధి హామీ పథక సిబ్బందికి శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోా గ్రామ స్థాయిలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన,ఉపాధి హామీ పథకం సంస్కరణలు, ఉపాధి హామీ పథకం మార్గదర్శకాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజాప్రతినిధులు , అధికారులు నిర్ణీత సమయానికి శిక్షణా కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని సూచించారు.

# బోనకల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక...

- 2వ సారి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా దేగల వేలాద్రి...
- కార్యదర్శిగా మాగి ముఖేష్ ఎన్నిక...
- ఐక్యతతో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం:నూతన నాయకత్వం...



**బోనకల్ , సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** బోనకల్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం గౌరవ అధ్యక్షులు బానోతు శ్రీనివాస్ రాథోడ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రాథమిక సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక విలేకరుల సమక్షంలో సంతోషకరమైన వాతావరణంలో ఈ నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయబడింది.గౌరవ అధ్యక్షుడిగా బానోతు శ్రీనివాస్ రాథోడ్,అధ్యక్షుడు దేగల వేలాద్రి,ప్రధాన కార్యదర్శి మాగి ముఖేష్,ట్రెజరర్ గా ఎస్.కె. పెంట్ సాహెబ్, ఉపాధ్యక్షులుగా కొణతాలపల్లి నాగేశ్వరరావు, షేక్ మదార్ సాహెబ్,సహాయ కార్యదర్శి నాగటి రాజశేఖర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె. బడే సాహెబ్ లు ఎన్నికయ్యారు.

**జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతాం: అధ్యక్షుడు దేగల వేలాద్రి...**

ఈ సందర్భంగా ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడారు."బోనకల్ మండలంలోని విలేకరులందరినీ సమన్వయం చేసుకుంటూ, జర్నలిస్టుల సంక్షేమానికి,వారి హక్కుల పరిరక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. ప్రజా సమస్యలను నిరంతరం వెలికితీస్తూ,ప్రభుత్వానికి అధికారులకు ప్రజా సమస్యల పరిష్కార దిశగా వారధిగా నిలవడమే ప్రెస్ క్లబ్ ముఖ్య ఉద్దేశం. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు."

**సంస్థ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తాం:కార్యదర్శి మాగి ముఖేష్...**

అనంతరం కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన మాగి ముఖేష్ మాట్లాడుతూ"మండలంలో పనిచేస్తున్న విలేకరుల ఐక్యతకు, క్లబ్ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు,ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమంతో పాటు వారి రక్షణకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం. నన్ను విశ్వసించి కార్యదర్శిగా ఎన్నుకున్న సహచర జర్నలిస్టు మిత్రులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ ఎన్నికల కార్యక్రమంలో బోనకల్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఎస్.కె. బాజీ షరీఫ్,యంగళ గౌతమ్,,తగరం రమేష్, తెల్లబోయిన సుమన్ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.నూతన నాయకత్వంలో ప్రెస్ క్లబ్ మరింత ముందుకు వెళ్లాలని వారు ఆకాంక్షించారు.

# కృష్ణస్వామి ముదిరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- కుల్కచర్లలో విగ్రహం ఏర్పాటు చేయాలి: ముదిరాజ్ సంఘం డిమాండ్




**వికారాబాద్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: ముదిరాజ్ సంఘం వ్యవస్థాపకులు, హైదరాబాద్ తొలి మేయర్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. జర్నలిస్టుగా పనిచేస్తూనే హైదరాబాద్ అభివృద్ధికి కృష్ణస్వామి ముదిరాజ్ చేసిన సేవలను గుర్తించి, ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు.ముదిరాజ్ సమాజాన్ని సమాజానికి పరిచయం చేయడంలో కృష్ణస్వామి ముదిరాజ్ కీలక పాత్ర పోషించారని నాయకులు పేర్కొన్నారు. ఆయన సేవలు, సామాజిక కృషి భవిష్యత్ తరాలకు తెలియజేసేలా కుల్కచర్ల మండల కేంద్రంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గతంలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహం ఏర్పాటు చేయడంతోపాటు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని నాయకులు గుర్తుచేశారు. ఇచ్చిన హామీలను అమలు చేసి రెండు ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మునిగడపలో ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ

- తెలంగాణ ఉద్యమకారుడి సేవలు చిరస్మరణీయం
- బాపూజీ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి: పద్మశాలి సంఘం డిమాండ్



**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం మునిగడప గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్, వట్టిపల్లి గ్రామ పద్మశాలి సంఘాల సౌజన్యంతో మునిగడప గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో కొండ లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడని గుర్తు చేశారు. బాపూజీ జీవిత చరిత్ర, ఆయన చేసిన త్యాగాలను రాబోయే తరాలకు తెలియజేసేలా ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ యువత బాపూజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల పద్మశాలి ఉపాధ్యక్షుడు ఉద్దేమర్రి చంద్రమౌళి, మునిగడప గ్రామ పద్మశాలి అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి సామల పోచయ్య, మండల యువజన అధ్యక్షుడు రాచకొండ అనిల్ పాల్గొన్నారు. వారితో పాటు గుండ బాలయ్య, సామల లింగం, రాచకొండ భాస్కర్, రాచకొండ నాగేష్, సామల చంద్రమౌళి, రాచకొండ నవీన్, గడ్డమీది సత్తయ్య, గడ్డమీది శ్రీనివాస్, అలాగే తిమ్మాపూర్, వట్టిపల్లి, మునిగడప గ్రామ పద్మశాలి సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుమార్తెల కలలకు అండగా నిలవాలి : మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి



**కేశంపేట, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** కుమార్తెలను ప్రేమతో పెంచడంతో పాటు వారి విద్య, భవిష్యత్తు, ఆశయాలకు కుటుంబ సభ్యులు అండగా నిలవాలని మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. ఆదివారం కుమార్తెల దినోత్సవం సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ రోజు తల్లిదండ్రుల చేయి పట్టుకుని నడిచే చిన్నారి, భవిష్యత్తులో కుటుంబాన్ని ఒక్కటిగా నిలబెట్టే బలమైన వ్యక్తిగా ఎదగగలదన్నారు.ప్రతి అమ్మాయికి చదువుకునే హక్కుతో పాటు తనకు నచ్చిన రంగంలో ఎదిగే అవకాశం కల్పించాలన్నారు. కుమార్తెల కలలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, వారి అభిప్రాయాలు, నిర్ణయాలకు గౌరవం ఇవ్వాలని సూచించారు. ఆడపిల్ల పుట్టిందంటే కుటుంబానికి భారం అనే భావనను సమాజం నుంచి పూర్తిగా తొలగించాల్సిన అవసరం ఉందన్నారు.కుమార్తెలకు సమాన అవకాశాలు కల్పిస్తే వారు విద్య, ఉద్యోగం, క్రీడలు, సామాజిక సేవ, ఇతర రంగాల్లో రాణించి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకొస్తారని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ కుమార్తెలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని కోరారు. ప్రపంచంలోని ప్రతి కుమార్తె ఆనందంగా, ఆత్మగౌరవంతో, స్వేచ్ఛగా తన భవిష్యత్తును నిర్మించుకునేలా సమాజం ప్రోత్సహించాలని ఆమె ఆకాంక్షించారు.

# మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మంత్రి శ్రీధర్ బాబును కలిసి మంథని ప్రాంతానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మంథని ప్రాంత అభివృద్ధి, ప్రజలకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి శ్రీధర్ బాబు కు వివరించినట్లు కొత్త శ్రీనివాస్ పేర్కొన్నారు. సమస్యలను సావధానంగా విన్న మంత్రి వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.



# రుద్రూర్ మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక




**నిజామాబాద్ , సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ నూతిపల్లి గణేష్(సాక్షి),అధ్యక్షుడిగా శ్యామ్ సుందర్ పహడే(ఎస్ ఎస్ పి),ప్రధాన కార్యదర్శిగా భీమ్ రావు యాదవ్(మన తెలంగాణ),ఉపాధ్యక్షులుగా లాల్ మొహమ్మద్(జనం న్యూస్),కోశాధికారిగా సూరజ్ శ్రీనివాస్(ఆంధ్ర ప్రభ),సహాయ కార్యదర్శి సిరిగధి శేఖర్(కే 6),సలహాదారులుగా నగేష్(ఈనాడు),తాహెర్(ఆంధ్రజ్యోతి)లను నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి జర్నలిస్టులు ఉమాకాంత్,సతీష్,శ్రీకాంత్ గౌడ్,లింగాల శంకర్,గౌస్,అశోక్ కాంబ్లే,యూనిస్ తదితరులు శుభభివందనలు తెలియజేశారు.

# ఉద్యోగుల హక్కులు, భద్రతకు ప్రాధాన్యం.....

- హామీల అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది: భీమిడి జైపాల్‌రెడ్డి



**శామీర్ పేట, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** హకీంపేట్ ఆర్టీసీ డిపోలో యూనియన్ ఎన్నికలు అక్టోబర్ 9న నిర్వహించనున్నట్లు డిపో అధ్యక్షుడు జీ.తులసీరాం తెలిపారు. తెలంగాణ మజ్దూర్ యూనియన్ బలపరిచిన, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మద్దతుతో తెలంగాణ వర్కర్స్ యూనియన్ తరపున పోటీ చేస్తున్న అశ్వత్థామరెడ్డికి లేబర్ కమిషనర్ బాణం గుర్తును కేటాయించినట్లు పేర్కొన్నారు.అక్టోబర్ 9న ఉదయం 5 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కానుందని తెలిపారు. హకీంపేట్ డిపో ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఉద్యోగుల విలీనం, సంపూర్ణ ఉద్యోగ భద్రత, హక్కుల పరిరక్షణ కోసం బాణం గుర్తుపై ఓటు వేసి తెలంగాణ వర్కర్స్ యూనియన్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని మేడ్చల్–మల్కాజ ిగిరి జిల్లా ఆర్టీఏ మెంబర్, హకీంపేట్ డిపో గౌరవ అధ్యక్షుడు భీమిడి జైపాల్‌రెడ్డి అన్నారు. ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగ భద్రత, సంస్థలో విలీనం తదితర అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు జీ.తులసీరాం, కార్యదర్శి పవన్‌కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు నామాల కృష్ణ, నర్సింగ్‌రావు, పుష్పలత, శోభ, చక్రపాణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాస్ యాదవ్, టీ.జగన్, వి.శేషాంత్, యండి.జాఫర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలి

- సర్ ప్రక్రియను నిలిపివేసి తొలగించిన ఓటర్ల హక్కును పునరుద్ధరించాలి: సీపీఐ



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించి, అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ మల్కాజిగిరి మండల సమితి ఆధ్వర్యంలో ఆదివారం వినాయక్‌నగర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు.సీపీఐ సీనియర్ నాయకుడు సీహెచ్. దశరథ్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియలో అన్యాయంగా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పునరుద్ధరించాలని కోరారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను, ప్రజాస్వామ్యబద్ధమైన కార్యకలాపాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు.సీపీఐ మల్కాజిగిరి మండల కార్యదర్శి కాసర్ల నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ల నియామక విధానంలో మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ద్వారా ఎన్నికల కమిషనర్ల నియామకం జరిగే విధానాన్ని తీసుకురావాలని కోరారు. ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కోసం భగత్‌సింగ్, మహాత్మాగాంధీ చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు, పౌరసంఘాలు, ప్రజాస్వామ్య పార్టీలన్నీ ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సంఘం పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ, ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించిన అంశాల్లో ఎన్నికల కమిషనర్లు విభేదాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన నివేదికలను వారు ప్రస్తావించారు. ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకుడు పి.సత్యనారాయణ, మండల సహాయ కార్యదర్శి కె.అశోక్‌కుమార్, జి.వెంకటరమణ, సయ్యద్ యూసుఫ్, ఎస్.కె.అజీజ్, కె.పవన్, పి.ఎన్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు





**నిజామాబాద్ , సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** తెలంగాణవాది,స్వాతంత్ర్య పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.నగర మేయర్ కూరగాయల ఉమారాణి,అదనపు కలెక్టర్ భుజంగరావు,బీ.సి,పద్మశాలి కుల సంఘాల ప్రతినిధులు తదితరులు వినాయకనగర్ లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తుది శ్వాస వరకు అంకితభావం,నిజాయితీగా కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారు కొనియాడారు.తెలంగాణ ఉద్యమంలోనే కాకుండా దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ పాల్గొన్నారని,చట్టసభల్లో గళమెత్తి తన పదవులను తృణప్రాయంగా వదులుకున్న త్యాగశీలి అని గుర్తు చేశారు.ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ,తెలంగాణ ప్రజల అభ్యున్నతిని కాంక్షిస్తూ కొండా లక్ష్మణ్ బాపూజీ కొనసాగించిన పోరాటం స్ఫూర్తిదాయకం అన్నారు.ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయి కుమార్,పద్మశాలి,బీసీ కుల సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన ప్రజాస్వామిక వాదిగ స్టేట్ టీచర్స్ యూనియన్

- 80 వసంతాల వైభవోత్సవంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పిలుపు







**నాగోల్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** నిజాం ప్రభుత్వంలో అసంబద్ధ విధానాలపై గళమెత్తి, ఆత్మాభిమానం కోసం ఉదయించిన నాటి నుండి అదే స్ఫూర్తితో కొనసాగుతూ హక్కులకై పోరాటాలు చేస్తూ, విద్యా విధానాలపై ఆలోచనలను రంగరిస్తున్న నిజమైన ప్రజాస్వామికవాదిగా స్టేట్ టీచర్స్ యూనియన్ ఉండడం అత్యంత విశేషమైనదిగా భావిస్తూ, 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్టేట్ టీచర్స్ యూనియన్ 80 వసంతాల వైభవోత్సవం ఆదివారం నాగోల్ శుభం కన్వెన్షన్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.శాసన మండలికి నిబద్ధత గల 10 మంది ఉపాధ్యాయులను పంపి, విద్యా స్థితిగతులపై, జాతీయ విద్యా విధానాలపై సమగ్ర నివేదికలను అందించి నిర్మాణాత్మకంగా ఉండడం ఆదర్శంగా నిలుస్తుందన్నారు.ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో ఏళ్లుగా ఆగిపోయిన బదిలీలు పదిన్నతులు చేశామని, మెగా డీఎస్సీ నిర్వహించడంతో పాటు అప్ గ్రేడేషన్ పూర్తి చేశామని, పబ్లిక్ స్కూళ్లు తెరిచి నాణ్యమైన విద్య అందించాలని, పూర్వ ప్రాథమిక విద్య అందుబాటులోకి తేవడం, అల్పాహారం అందించి పుష్టికరమైన భావి భారత పౌరులను అందించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులకు స్నేహపూర్తితంగా వ్యవహరిస్తూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఆర్థిక సమస్యలు ఉన్నా వెసులుబాటు చేసుకొని చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని తెలిపారు.హెల్త్ కార్డ్ విషయంలో ప్రభుత్వం ముందడుగు వేసి అనేక చర్చలతో ఎక్కడా లేని విధంగా చేశామని, వాటిలోని లోపాలను సవరిస్తామని తెలిపారు. డీఏ, పీఆర్సీ అంశాల్లో వేగవంతమైన కదలిక ఉన్నదని తెలియజేస్తున్నాను అన్నారు. ఏ ఐ ఉపయోగించి ప్రభుత్వ విద్యను, పల్లె విద్యార్థులను అభివృద్ధి చెందించే ప్రయత్నం చేస్తున్నామని, ఉద్యోగ ఉపాధ్యాయులు అంటే ప్రభుత్వానికి ప్రేమ గౌరవం ఉందని, ప్రభుత్వం మీద మీకు ప్రేమ ఉండాలని, భయాందోళనలతో వ్యవస్థ నడవదని తెలుపుతూ, మీ సలహా సూచనలు అందించాలని ఆహ్వానించారు.సీపీఐ శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల వల్లనే ఈరోజు సమాజం ఈ స్థాయిలో ఉందన్నారు. సీపీఐ జాతీయ సభ్యులు చాడ వెంకట రెడ్డి, ఇబ్రహీం పట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. దాసరి శ్రీధర్ సంపాదకత్వం వహించిన సంఘ చరిత్ర పుస్తకం అష్టపది ఆవిష్కరించారు. ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్ మాట్లాడుతూ ఎందరో ఉపాధ్యాయ నేతల త్యాగాలతో మనం ఈరోజు ఎన్నో ప్రయోజనాలు హక్కులు పొందుతున్నామని, వారి బాటలో నడవడమే వారికి మనం ఇచ్చే నివాళిగా భావించాలన్నారు. స్టేట్ టీచర్స్ యూనియన్ ఈరోజు ఉపాధ్యాయ రంగానికి మరింత చేరువై ఐక్య ఉద్యమాలకు నేతృత్వం వహిస్తూ ఇటీవల రెండు కరువు భత్యం బకాయిలను పొందామని, త్వరలోనే పీఆర్సీ పొందే అవకాశం ఉందని, అన్ని హక్కులను పొందే వరకు ఎస్టీయూ విశ్రమించదని, నాటి నాయకుల స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తెగించి కొట్లాడిన ఏకైక సంఘంగా, అందుకోసం సంఘం గుర్తింపు కోల్పోయినా విడనాడని సంఘంగా ఎస్టీయూ నిలుస్తుందన్నారు. అష్టపది సంపాదకుడు దాసరి శ్రీధర్ మాట్లాడుతూ... నిబద్ధతతో ఉంటే అన్ని పదవులు వర్తిస్తాయని తెలిపారు. పూర్వ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి సాబేర్ ఆలీ, ఉమ్మడి రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కత్తి నరసింహారెడ్డి, ఏపీ ఎస్టీయూ నాయకులు, ఏఐఎస్టీఎఫ్ వివిధ రాష్ట్రాల నాయకులు, పత్రిక సంపాదకులు ప్రసాద్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, హరిప్రసాద్, కృష్ణారెడ్డి, పరమేశ, పోల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, జిల్లాల నుండి అశేషంగా విచ్చేసిన రాష్ట్ర బాధ్యులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సీనియర్ నాయకులకు సన్మానించారు.

# గణనాథుడికి ఘన వీడ్కోలు.. లడ్డూల వేలంలో భారీ ధర 1.26 లక్షలు





**కేశంపేట, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడు పదమూడు రోజుల పాటు నిత్య పూజలు అందుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో ఆదివారం గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా విగ్నేశ్వరుడి వద్ద భక్తుల సమక్షంలో లడ్డూ వేలంపాట నిర్వహించారు. పెద్ద లడ్డూను గంధ్ర రమేష్ గౌడ్ రూ.1,26,000కు దక్కించుకున్నారు. చిన్న లడ్డూను సొంటె శ్రీశైలం రూ.61,000కు కైవసం చేసుకున్నారు. స్వామివారి మాలను కర్రోల సాయిలు రూ.2,000కు సొంతం చేసుకున్నారు. వేలంపాటలో గ్రామస్థులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు నృత్యాలు చేస్తూ, కోలాటాలు ఆడుతూ, బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. యువత డీజే పాటలకు నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తులు గణనాథుడికి జైకొడుతూ నిమజ్జన ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో గణనాథుడికి వీడ్కోలు పలికి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర యూత్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యాటక రంగంలో యువతదే కీలక పాత్ర

- సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీలు: అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్





**మేడ్చల్ , సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ప్రపంచ పర్యాటక దినోత్సవం–2026ను పురస్కరించుకుని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని యువ పర్యాటక క్లబ్బుల విద్యార్థులకు జిల్లా స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు. "డిజిటల్ ఎజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడిజైన్ టూరిజం" అంశంపై నిర్వహించిన పోటీల్లో జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.విద్యార్థుల్లో పర్యాటక రంగంపై అవగాహన కల్పించడంతో పాటు వారి సృజనాత్మకతను వెలికితీయడమే పోటీల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. సరైన మార్గనిర్దేశంతో యువత తమ ప్రతిభను పెంపొందించుకుని భవిష్యత్తులో పర్యాటక రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించవచ్చని పేర్కొన్నారు. మేడ ్చల్– మ ల్కాజిగిరి జిల్లాలో కీసర రామలింగేశ్వరస్వామి దేవాలయం, శామీర్‌పేట చెరువు, కండ్లకోయ ఆక్సిజన్ పార్కు, జీనం వ్యాలీతో పాటు పలు ప్రముఖ దేవాలయాలు ఉన్నాయని అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ తెలిపారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉండటంతో జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, నేరేడ్‌మెట్‌తో పాటు వివిధ జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆదిలాబాద్ ఫైన్ ఆర్ట్స్ పాఠశాల విద్యార్థులు రూపొందించిన కాన్వాస్ చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 9, 10వ తరగతి విద్యార్థులు పర్యావరణం, పర్యాటకం తదితర అంశాలపై రూపొందించిన చిత్రాలను అధికారులు, అతిథులు అభినందించారు.జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చిత్రకళ రూపంలో రూపొందించి రాష్ట్రస్థాయిలోని కళా ప్రదర్శనశాలల్లో ప్రదర్శించేలా విద్యార్థులకు తగిన శిక్షణ అందించాలని అదనపు కలెక్టర్ సంబంధిత ప్రిన్సిపాల్‌కు సూచించారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ చిత్రపటాన్ని రూపొందించి ఆయనకు బహుమతిగా అందజేశారు.కార్యక్రమంలో జిల్లా పర్యాటక నోడల్ అధికారి సాంబశివరావు, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కిషన్, పర్యాటక అధికారి దామోదర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, డీపీఎం అభిలాష్‌రావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నీ ఫామ్ హౌస్ ముట్టడిస్తాం పుట్ట మధు. కాంగ్రెస్ నాయకులు



**మంథని, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో శనివారం రోజున కమాన్పూర్ మాజీ జడ్పిటిసి పుట్ట మధు చేసినటువంటి వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రెస్ మీట్ లో నాయకులు మంథని మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే,మున్సిపల్ చైర్మన్ వోడ్నల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న,మాజీ మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ మాట్లాడుతూ... రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పైన అనుచిత వైఖ్యాలు చేస్తే సాహించబోమని నువ్వు గత పది సంవత్సరాల కాలంలో ఎంత దోచుకున్నావో ప్రజలందరూ గమనించారు నీకు తగిన బుద్ధి చెప్పారు అయినా కూడా మారకుండా ఇష్టరాజ్యంగా అబద్ధపు ప్రచారాలు చేసుకుంటూ పబ్బం కడుపుతున్నావు.నువ్వు వెంకటాపూర్ గ్రామంలో ఎన్ని ఎకరాల భూములు సంపాదించినావో అక్కడ కేసీఆర్ సంపాదించుకున్నాడు భూములు ఇక్కడ నువ్వు సంపాదించుకున్న భూములు ఎవరు సంపాదించుకోలేదని 10 సంవత్సరాల కాలంలో దళితుల భూములను తక్కువ ధరకు గుంజుకున్న వ్యక్తిని మా రచ్చపల్లి గ్రామస్తులు ఆర్&ఆర్ ప్యాకేజీ తో వచ్చిన డబ్బులతో వెంకటాపూర్లో భూములు కొనుక్కుంటే వాటిని మీ అల్లుళ్ళతో బెదిరించి భూములను రిజిస్ట్రేషన్ చేపించుకున్న నువ్వు మాట్లాడుతున్నావని ఎద్దేవా చేశారు. నువ్వు మా నాయకుడు శ్రీధర్ బాబు గారి భూములపై మాట్లాడుతున్నావ్ అవి ఎక్కడ ఉన్నాయో ఏందో అనేది కూడా మన నాయకులకు తెలవదని వారు భూములు పంచే వ్యక్తిగా ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ ముందుకు వెళ్తున్నారని వారికి ప్రజల బాగోగులు తప్ప ఎలాంటి కబ్జాలు చేయలేదని బహిరంగంగాతెలుపుతున్నాము.పత్రిక సమావేశం ద్వారా మీరు దళితులకు మూడెకరాల భూమి అనే హామీలు ఇచ్చారు తప్ప, దళితుల భూములు గుంజుకున్న మీరు ఈరోజు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సాహించబోమని అన్నారు. నువ్వు మహనీయుల గురించి మాట్లాడుతున్నావ్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా మహనీయులకు పెద్దపీట వేసిందని వారి జయంతి వర్ధంతులకు సంబంధించి ప్రతి ఒక్క కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం వారికి ఘన నివాళులు అర్పిస్తూ వారి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. నువ్వు ఈరోజు మంథని బస్టాండ్లో ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడుతూ ఇక్కడ కూడా హామీలు అమలు కావడం లేదు అని చెప్పి మాట్లాడుతున్నావ్. పుట్ట మధు నోరు జాగ్రత్త మహిళలు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తూ ఉచిత ప్రయాణం చేస్తూ వారి యొక్క కనీస అవసరాలు దృష్ట దూర ప్రాంతాలకు ఉచితంగా వెళుతున్నారు. కాంగ్రెస్ పార్టీ హామీని అమలు చేయడం జరిగిందని గుర్తుతెరగాలని ఆడబిడ్డలపై కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పెద్దపీట వేస్తుందని నాయకులు అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యక్తివి నువ్వు ఇప్పుడు దొంగే దొంగ అన్నట్టుగా నీ యొక్క పద్ధతి ఏర్పాటుతుంది.నువ్వు వెంకటాపూర్లో ఫామ్హౌస్ గాని బయట వివిధ ప్రాంతాల్లో ప్లాట్లు గాని నువ్వు రాజ గృహా ఎలా నిర్మించుకున్నావో ప్రజలందరికీ తెలిసే నీయొక్క బుద్ధి మార్చుకోవాలని ఉద్దేశంతో నిన్ను ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడగొట్టి గుణపాఠం చెప్పడం జరిగింది. ఇకనైనా నీ బుద్ధి మార్చుకుని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను చూస్తూ ఉండాల్సిందే రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చి ప్రజల ముందుకు వెళ్తామని నాయకులు అన్నారు. నువ్వు వెంకటాపూర్లో ఎన్ని ఎకరాలు అటవీ భూమిని ,దళితుల భూమిని కబ్జాలు చేసి అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకొని ప్రజలకు నుండి బెదిరింపులు చేసి తక్కువ ధరకు గుంజుకున్న నువ్వు ఈరోజు మాట్లాడుతున్నావా ఇంకోసారి మా నాయకులు శ్రీధర్ బాబు పైన శ్రీనుబాబు పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక కోస్తామని నాయకులు అన్నారు. నువ్వు ఆర్టీసీ కార్మికులను తప్పుదోవ పట్టించి కార్యక్రమం చేస్తా ఉన్నావు పుట్ట మధు మీ హయాంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే మీ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు ఆర్టిసి కార్మికులు దాదాపు 30 మంది అమర్లైనా కూడా మీరు వారికి ఎలాంటి హామీలు ఇవ్వలేదు. మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్టిసి గ్రామ కార్మికులు సమ్మెకు సంబంధించిన నోటీసు ఇవ్వగానే వారిపై సబ్ కమిటీ వేసి వారి యొక్క సమస్యలు విని త్వరలోనే ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేస్తామని వారికి తెలపడం జరిగింది. వారికి కావలసిన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొస్తామని మా నాయకులు శ్రీధర్ బాబు స్వంత ఖర్చులతో పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేసి వారి భవిష్యత్తులో అత్యున్నత స్థానంలో ఉండాలనే ఉద్దేశంతో స్టడీ మెటీరియల్ అందజేయడం కోచింగ్ సెంటర్లో అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మీ టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఎంతమంది దళితులకు భూమి ఇచ్చావో మా కాంగ్రెస్ పార్టీ మా నాయకులు స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు, శ్రీధర్ బాబు ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాల బిడ్డలకు ఎంతోమందికి భూములను వారి చేతి మీదగా పట్టాలు ఇవ్వడం జరిగిందని మీరు ఎంతమందికి భూములు ఇచ్చారో తెలుపాలని మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు,కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కాజా పాషా కింగ్స్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం



**తలకొండపల్లి , సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండల కేంద్రంలో జై కిసాన్ సీడ్స్ , తలకొండపల్లి మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ కాజా పాషా నూతనంగా నిర్మించిన కింగ్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, విలేకరులు హాజరై కాజా పాషా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాజా పాషా కుమారులను అతిథులు ఆశీర్వదించారు. మండల కేంద్రంలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన కింగ్ ఫంక్షన్ హాల్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. వివాహాలు, శుభకార్యాలు, ఇతర కార్యక్రమాలకు అనువుగా ఈ ఫంక్షన్ హాల్ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులు, ప్రముఖులు,విలేకరులు, కాజా పాషా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# MRPS మండల అధ్యక్షుడిగా శ్రీను నియామకం

- -MRPS బలోపేతమే లక్ష్యం.. డిండి మండలంలో మరింత చురుకుగా పని చేస్తాం.:ముడి శ్రీను



**డిండి(గుండ్లపల్లి), సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** MRPS రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా అధ్యక్షుడు పోతెం సహదేవుడు ఆమోదంతో MRPS డిండి మండల కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముడి శ్రీను, ఉపాధ్యక్షుడిగా జిట్టు సతీష్, ప్రధాన కార్యదర్శిగా కామెపల్లి రామకృష్ణ మాదిగలను ఎన్నుకున్నారు.ఎన్నికైన వారు మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షుడు కోదాటి మోహన్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని అన్నారు. MRPS బలోపేతానికి కృషి చేస్తామని, అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.

# జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం కమిటీ లో మణుగూరు సభ్యులకు చోటు



**మణుగూరు, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పెద్దమ్మగుడి దగ్గర,అంబికా ఫంక్షన్ హాల్ లో జరిగిన జిల్లా రెడ్డి సంక్షేమ సంగం సమావేశం లో నూతనంగా జిల్లా కమిటీ ఏర్పాటు చేయటం జరిగినది.అధ్యక్షులు గా జమ్ముల సీతారామి రెడ్డి, కార్యదర్శులు గా వై .శ్రీనివాస రెడ్డి, ట్రెసరర్ కళ్లెం వెంకట రెడ్డి,లను ఎన్నుకొన్నారు.నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీ లోకి మన మణుగూరు నుండి ఉడుముల తిరుపతి రెడ్డి, శిరపు గణేష్ రెడ్డి, గుర్రం వెంకట రెడ్డి,ఆలేటి అశోక్ రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి బిఎస్ఎన్ఎల్ ,శ్యామల కొండా రెడ్డి,సరెడ్డి రాఘవ రెడ్డి, బద్దం శ్రీనివాస రెడ్డి, దేవిరెడ్డి అదిరెడ్డి, ఏడుల్లా బయ్యారం నుండి గంగిరెడ్డి వెంకట రెడ్డి,ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి,కోటపాటి సుబ్బారెడ్డి,బత్తుల వెంకట రెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి (లారీ),గట్ల బాల్ రెడ్డి ఎన్నుకోవటం జరిగినది ఈ కార్యక్రమం లో మణుగూరు రెడ్డి సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, కార్యదర్శి ఆలేటి అశోక్ రెడ్డి, ట్రేసరర్ గాయం అవినాష్ రెడ్డి కమిటీ సభ్యులు సామ శ్రీనివాస రెడ్డి (రైస్ మిల్), ఆదినారాయణ రెడ్డి, సారంపల్లి రామ్ రెడ్డి, బంక్ శ్రీనివాస రెడ్డి, యాకుబ్ రెడ్డి, లాయర్ రమణా రెడ్డి, సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## రామకృష్ణమఠంలో విద్యార్థులకు త్రీడీ ఆర్ట్ శిక్షణ



**మంథని, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** భారతీయ పురాతన కళ అయిన త్రీడి ఆర్ట్ ని దేశమంతా నేర్పించాలనే ఉద్దేశంతో ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణ నిర్వహిస్తున్న త్రీడి శిక్షణ తరగతులకి చాలా మంచి ఆదరణ లభిస్తుంది. విజయవాడలోని రామకృష్ణ మిషన్ స్కూల్ లో శనివారం ఆసక్తి ఉన్న 500 మంది విద్యార్థులకు త్రీడి డ్రాయింగ్ పైన మెలకువలు నేర్పించారు. దానితోపాటుగా మహాభారతంలోని మాయా కొలనును పిల్లల చేత చేయించారు. శ్రీ రామకృష్ణ పరమహంస శ్రీ వివేకానంద కి ఉపదేశం ఇస్తున్నట్టు త్రీడిలో చిత్రీకరించారు. అరుదైన త్రీడీ ఆర్ట్ ను మొదటిసారిగా చూసి చాలా ఆశ్చర్యపోయారు. ఆదివారం నాడు హ్యూమన్ ఎక్సలెన్స్ సెల్ లో కూడా త్రీడి ఆర్ట్ పైన శిక్షణ ఇచ్చారు. పిల్లలకి త్రీడి ఆర్ట్ నేర్పించడం చాలా ఆనందంగా ఉందని, తనకి ఈ అవకాశం ఇచ్చిన ఆశ్రమ గురువు శ్రీ చితికంఠనంద స్వామి గారికి, భరద్వాజ్ స్వామీజీ కి, స్కూలు ప్రిన్సిపల్, ఉపాధ్యాయులకు, కోఆర్డినేటర్ జీవన్ లకు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయులు : టి.ఆర్.ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ కొట్టాల యాదగిరి



**గజ్వేల్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన తెలంగాణ రక్షణ సేన గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ కొట్టాల యాదగిరి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, బహుజనుల హక్కుల కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలు, త్యాగాలు చిరస్మరణీయమైనవని ఆయన కొనియాడారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా, మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసి తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన మహనీయుడు బాపూజీ అని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలోటి ఆర్ ఎస్ పార్టీ టౌన్ యూత్ ప్రసిడెంట్ కురాకుల శ్రీకాంత్, ఎక్కలదేవి ప్రవీణ్, చందు, రమేష్, స్వామి, సత్యం, ప్రశాంత్, పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దిండి మండలంలో రికార్డు స్థాయిలో గణేష్ లడ్డూ వేలం

- రూ.3,55,116కు లడ్డూను దక్కించుకున్న డాక్టర్ సింధు



**దిండి (గుండ్లపల్లి), సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** గణేష్ నిమజ్జనం పురస్కరించుకుని దిండి మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్‌లో గణేష్ లడ్డూ వేలం పాట రికార్డు స్థాయిలో జరిగింది. శ్రీరామ్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ, శ్రీరామ్ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలం పాటలో డాక్టర్ సింధు రూ.3,55,116కు గణేష్ లడ్డూను దక్కించుకున్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటకు శ్రీరామ్ నగర్ కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటాపోటీగా సాగిన వేలం పాటలో చివరకు డాక్టర్ సింధు రూ.3,55,116కు లడ్డూను దక్కించుకోవడంతో శ్రీరామ్ నగర్‌లో ఉత్సవ సందడి నెలకొంది.లడ్డూ వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని గణేష్ ఉత్సవాల నిర్వహణతో పాటు కాలనీ అభివృద్ధి, ఇతర సామాజిక కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా శ్రీరామ్ నగర్‌లో భక్తిశ్రద్ధలతో పాటు సందడి వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా వేలం పాటలో పాల్గొన్న భక్తులకు, సహకరించిన శ్రీరామ్ నగర్ కాలనీ ప్రజలకు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకోవాలి



**హయత్ నగర్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** హయత్ నగర్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి వేడుకలు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమంలో మాజి కార్పొరేటర్ లు కళ్లెం నవజీవన్ రెడ్డి,కొప్పుల నరసింహ రెడ్డి కార్పొరేటర్ లు పద్మశాలి సంఘం నాయకులు ముఖ్య అతిథిలుగా పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం క్యాబినెట్ మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకున్న వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. భారత స్వాతంత్రోద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ యొక్క చరిత్ర చిరకాలం నిలిచిపోతుందని అన్నారు. ఆయన చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని పేర్కొన్నారు..వరంగల్ విమానాశ్రయంకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును నామకరణం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పన్నం నరేందర్ నేత,గౌరవ అధ్యక్షులు వడ్డేపల్లి లక్ష్మయ్య నేత,ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ నేత,హరినాధ్ నేత,వెంకటేశ్వర్లు నేత,విఠల్, బడుగు వెంకటేష్,నక్క వెంకటేశం,సత్యనారాయణ నేత,విప్ప వెంకటేశ్వర్లు, రాజేందర్ నేత,యాదయ్య నేత, ఎల్లయ్య నేత,సూర్యనారాయణ నేత చెరుకు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకున్న జర్నలిస్టులు



**బోనకల్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** బోనకల్ ప్రెస్ క్లబ్ సభ్యుడు, విజన్ ఆంధ్రా దినపత్రిక విలేకరి,మందా సత్యానందం ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది,వారి కుటుంబానికి అండగా నిలుస్తూ స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి రూ.60 వేల ఆర్థిక సహాయాన్ని సత్యానందం కుటుంబ సభ్యులకు అందజేశారు.తోటి జర్నలిస్టు కుటుంబం ఆపదలో ఉందని తెలిసి బోనకల్ ప్రెస్ క్లబ్ సభ్యులు మానవత్వంతో ముందుకొచ్చి ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ సహృదయాన్ని చాటుకున్నారు.తమ మిత్రుడు సత్యానందం అకాల మరణం చెందడం తీవ్రంగా బాధించిందని, కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవడం కంటే గొప్ప సహాయం మరొకటి లేదనే భావనతో జర్నలిస్టులంతా కలిసి ఈ సహాయాన్ని అందించి సత్యానందం కుటుంబానికి భవిష్యత్తులోనూ తమ వంతు సహకారం అందిస్తామని గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ రాథోడ్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడుతూ సత్యానందం మృతి ప్రెస్ క్లబ్‌కు, జర్నలిస్టు కుటుంబానికి తీరని లోటని అన్నారు.కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయిన సత్యానందం కుటుంబం ఆపదలో ఉన్న సమయంలో తోటి జర్నలిస్టులుగా అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారూ.సత్యానందం కుటుంబం ఒంటరిగా లేదని,తోటి జర్నలిస్టులంతా కుటుంబ సభ్యుల్లా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడమే కాకుండా మానవత్వమే ముందుగా.. జర్నలిస్టుల ఐక్యతే బలంగా నిలవాలనే సందేశాన్ని బోనకల్ ప్రెస్ క్లబ్ చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బాజీ షరీఫ్, యంగల గౌతం,షేక్ బడే,మాగి ముఖేష్,పెంటు సాహెబ్,నాగటి రాజశేఖర్,తగరం రమేష్,కొణతాలపల్లి నాగేశ్వర రావు,తెల్లబోయిన సుమన్, గ్రామ సర్పంచ్ మందా కరుణ,కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## జవహర్‌నగర్‌లో కనుమరుగవుతున్న ప్రభుత్వ భూములు

- ఇప్పటికే వందల ఎకరాలు స్వాహా.?
- కాప్రా రెవెన్యూ అధికారుల కనుసైగల్లోనే కబ్జాల దందా అంటూ ఆరోపణలు
- పేదల పేరుతో భూములు.. దోపిడీ మాత్రం గేటుగాళ్లదే
- వందల ఎకరాలు చేతులు మారుతున్నా అధికార యంత్రాంగం ఏం చేస్తోంది.?





**హైదరాబాద్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** జవహర్‌నగర్ పరిధిలో ప్రభుత్వ భూముల పరిస్థితి రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న భూములు క్రమంగా ఆక్రమణలకు గురవుతున్నాయని, ఇప్పటికే వందల ఎకరాల విలువైన ప్రభుత్వ భూములు వివిధ మార్గాల్లో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పేదల అవసరాల పేరుతో మొదలయ్యే వ్యవహారాలు చివరకు భారీగా భూముల దోపిడీకి దారితీస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.కాప్రా రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూములపై జరుగుతున్న వ్యవహారాలపై ఉన్నత అధికారులు సమగ్రంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. భూముల అసలు స్వరూపం, సర్వే నంబర్లు, విస్తీర్ణం, ప్రభుత్వ రికార్డులు, ప్రస్తుతం ఉన్న ఆక్రమణలు, జరిగిన రిజిస్ట్రేషన్లు తదితర అంశాలపై కలెక్టర్ సమగ్ర భూ సర్వే నిర్వహిస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు పేర్కొన్నారు.

**పేదల పేరు.. పెత్తందారుల పట్టు.?**

ప్రభుత్వ భూముల విషయంలో పేదలు, నిరుపేదల పేర్లు ముందుకు వస్తున్నప్పటికీ, వాస్తవంగా ఆ భూముల వెనుక పెద్ద స్థాయిలో రియల్ ఎస్టేట్ మాఫియా నడుస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. భూములను చిన్నచిన్న ప్లాట్లుగా చూపించి విక్రయించడం, మధ్యవర్తుల ద్వారా లావాదేవీలు నిర్వహించడం, ఆర్ ఐ, తహసిల్దార్, ఆర్డీవో సహకారంతో మాఫియా తో భారీ మొత్తాలకు చేతులు మారుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.వందల ఎకరాల భూములు ఆక్రమణకు గురై ఉంటే వాటి విలువ వందల కోట్ల రూపాయలకు ఉంటుందని అయిన కలెక్టర్ నిర్లక్ష్యం చేయడం విడ్డూరం. ఇంత భారీ స్థాయిలో ప్రభుత్వ ఆస్తులు ప్రమాదంలో ఉన్నప్పటికీ కలెక్టర్, ఉన్నత అధికారులు ఇప్పటివరకు పూర్తి స్థాయి విచారణ చేపట్టకపోవడంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి

**రెవెన్యూ అధికారుల పాత్రపై విచారణ జరపాలి**

ప్రభుత్వ భూములను గుర్తించడం, వాటికి హద్దులు నిర్ణయించడం, పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ వేయడం ఎందుకు చేయడం లేదని కబ్జా కోసమే అధికార యంత్రాంగం ఫెన్సింగ్ వేయకుండా వదిలేయడం జరుగుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూముల రికార్డులను పరిరక్షించడం రెవెన్యూ శాఖ బాధ్యత. అలాంటి భూముల్లో అక్రమ నిర్మాణాలు, ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వస్తే వెంటనే విచారణ జరపాల్సి ఉంటుంది. కానీ కాప్రా రెవిన్యూ ఇన్స్పెక్టర్ సహకారంతో పాటు ఎమ్మార్వో సహకారంతోనే భూమాఫియా చెలరేగిపోతోంది. దీనికి తోడు కలెక్టర్ కూడా చూసి చూడనట్లు వదిలేయడం అనేక అనుమానాలకు తాగొస్తుంది వందల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు కనుమరుగవుతున్న కలెక్టర్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వెనుక కొంతమంది ప్రజాప్రతినిధుల హస్తం ఉందన్న ఆరోపణలో ఉన్నాయి.అయితే జవహర్‌నగర్ పరిధిలో ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయని సాక్షాత్ అధికారులు రాజకీయ నాయకులు ఎన్నిసార్లు బహిరంగంగా పేర్కొన్న ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ ఎందుకు పూర్తిస్థాయి చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యమా.? లేక రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లా.? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు స్టేట్ విజిలెన్స్ విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**వందల మంది రిపోర్టర్లు.. వెలుగులోకి రాని భూదందా.?**

జవహర్‌నగర్ పరిసరాల్లో సుమారు 200 మంది వరకు రిపోర్టర్లు ఉన్నప్పటికీ, ఇంత పెద్ద స్థాయిలో ప్రభుత్వ భూముల ఆక్రమణల ఆరోపణలు ఎందుకు ప్రధానంగా వెలుగులోకి రావడం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ప్రధాన పత్రికలు, టీవీ చానళ్ల పేర్లు చెప్పుకుంటూ తిరిగే కొందరు ప్రతినిధులు ప్రజా సమస్యల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది ప్రభుత్వ భూములు కనుమరుగవుతున్నాయనే ఆరోపణలు నిజమైతే వాటిని వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత మీడియాపైనా ఉందని ప్రజలు అంటున్నారు. భూముల కబ్జాపై ప్రశ్నించే గొంతులు మౌనం వహిస్తే ప్రభుత్వ ఆస్తులను కాపాడేది ఎవరు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

జవహర్‌నగర్‌లో ప్రభుత్వ భూములపై వస్తున్న ఆరోపణలపై ఎంఆర్వో, ఆర్డీవో, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.ప్రభుత్వ భూములపై ప్రత్యేక సర్వే నిర్వహించి, ప్రభుత్వ రికార్డులతో ప్రస్తుత భౌతిక పరిస్థితిని సరిపోల్చాలి. అక్రమ ఆక్రమణలు ఉన్నట్లు తేలితే చట్ట ప్రకారం భూములను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఆక్రమణలకు సహకరించిన అధికారులు ప్లాట్లుగా చేసి అమ్మిన మాఫియా సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి. దానిని కాపాడాల్సిన బాధ్యత కలెక్టర్ దే. జవహర్‌నగర్‌లో నిజంగా ఎంత ప్రభుత్వ భూమి ఉంది.? ఎంత భూమి ఆక్రమణకు గురైంది.? ఎవరి చేతుల్లోకి వెళ్లింది.? ఎన్ని లావాదేవీలు జరిగాయి.? మిగిలిన భూమికి ఫెన్సింగ్ వేయాలి అనే ప్రశ్నలకు రెవెన్యూ శాఖ అధికారికంగా తెలపాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

# ఎంబిబిఎస్ ప్రభుత్వ కళాశాలలో సీటు దక్కించుకున్న కండె శ్రావ్య

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పాలకుర్ల శేఖర్ గౌడ్.
- శ్రావ్యను శాలువాతో సన్మానించి అభినందించిన
- కండె శ్రావ్య పై చదువులు చదవడానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** మంచాల మండలం దాద్ పల్లి గ్రామానికి చెందిన కండె మల్లేష్ గుప్తా కూతురు కండె శ్రావ్య పై చదువులు చదువుకొని భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్న కండె శ్రావ్యను హనుమాన్ దేవాలయం వద్ద స్వీట్ తినిపించి శాలువాతో ఘనంగా సన్మానించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా నాయకుడు పాలకుర్ల శేఖర్ గౌడ్ సీనియర్ నాయకులు,మామిడిపల్లి శ్రీనివాస్, నేనావత్ రాజు నాయక్, ఈ సందర్భంగా పాలకుర్ల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ,దాద్ పల్లి గ్రామం నుండి ఎంబిబిఎస్ విద్యకు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణం అని అ న్నారు. కండె శ్రావ్య ఎంబిబిఎస్ కావడానికి ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రావ్య కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాకింగ్ ట్రాక్ కు గ్రహణం.. చెత్త చెట్లతో తాగుబోతులకు అడ్డగా మారిన వైనం

**వికారాబాద్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ప్రభుత్వ స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని డిమాండ్అ సంపూర్తిగా మిగిలిన వాకింగ్ ట్రాక్రృజా ఆరోగ్యానికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని స్థానికుల ఆకాంక్ష31వ వార్డులో నిర్లక్ష్యానికి గురైన వాకింగ్ ట్రాక్ – పాములు, తేళ్లతో కాలనీవాసుల ఆందోళన వికారాబాద్: పట్టణంలోని 31వ వార్డులో గతంలో నిర్మాణానికి నిధులు వెచ్చించిన వాకింగ్ ట్రాక్ ప్రస్తుతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురై నామరూపాలు లేకుండా పోయిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కే. రాజయ్య వెనుక గల్లీలో ఉన్న ఈ ప్రాంతం పెద్దపెద్ద చెట్లు, చెత్తాచెదారంతో అడవిని తలపిస్తోంది. పాములు, తేళ్లు జనవాసాల్లోకి వస్తుండటంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాత్రివేళల్లో ఈ ప్రదేశం తాగుబోతులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. గతంలో వాకింగ్ ట్రాక్ అభివృద్ధి కోసం ఖర్చు చేసిన నిధులు పూర్తిస్థాయిలో ఉపయోగపడకపోవడంతో ప్రజాధనం వృథా అయిందనే చర్చ కూడా జరుగుతోంది.పట్టణంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ఉపయోగపడేలా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా 31వ వార్డులోని వాకింగ్ ట్రాక్ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి, పరిశుభ్రతతో పాటు ఓపెన్



జిమ్ ఏర్పాటు చేస్తే స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కోరుతున్నారు. గతంలో వెచ్చించిన నిధులు వృథా కాకుండా, ప్రజలకు అందుబాటులో ఉండే ఆరోగ్యకరమైన వాకింగ్ ట్రాక్గా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# డిచ్ పల్లి మండల ఎంఆర్పిఎస్ నూతన కమిటీ మండల సమావేశం

**నిజామాబాద్ రూరల్ డిచ్ పల్లి , సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు తెలంగాణలో అన్ని మండలాల కొత్త నాయకత్వాన్ని చలో అమరావతి కార్యక్రమానికి వెళ్లడానికి ఆదివారం డిచ్ పల్లి మండల్ ఎమ్మార్పీఎస్ కమిటీ సమావేశం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా డిచ్ పల్లిఎంఆర్పిఎస్ మండల ఇన్చార్జి దప్పు నరసయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నక్క సాయిబాబు మాదిగ,మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అక్టోబర్ 7న అమరావతిలో నిర్వహించనున్న నూతన మండల కమిటీ జాతీయ సదస్సుకు డిచ్ పల్లి మండల కమిటీ కూడా సిద్ధంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు పిలుపునిచ్చారు సదస్సు మండలంలోని నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ కార్యకర్తలందరూ వైట్ షర్ట్ బ్లాక్ ప్యాంటు డ్రెస్ కోడ్ ను విధిగా పాటించవలెను పాటించాలని నిర్ణయించారు అదేవిధంగా అమరావతిలో జరిగే నూతన మండల కమిటీల జాతీయ సదస్సు కు డిచ్ పల్లి మండల కమిటీ



పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి ఘర్కా సాయికుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శి నమిల్ల రామచందర్ మాదిగ,కార్యనిర్వాహక అధ్యక్షులు రాయింపేట గంగాధర్ మాదిగ,ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్ మాదిగ, కోండ్ర చిన్న సాయిలు మాదిగ, కార్యదర్శులు జీడిగంటి వినోద్ మాదిగ, ఎర్రవెల్లి మోహన్ మాదిగ,గంధమాల బాబు మాదిగ, తెడ్డు సుమన్ మాదిగ సందీప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చండీశ్వర్ యూత్ వినాయక నిమజ్జనం

- పెద్ద లడ్డు గ్రహీత చెరుకు పర్వతాలులక్షా పదకొండు వేల రూపాయలు (1,11,000)పలికిన లడ్డు వేలం
- చిన్న లడ్డు గ్రహీత చెరుకు వెంకటేష్ 37 వేల రూ.పలికిన వేలం పాట.

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలోని చండీశ్వర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక నిమజ్జనం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. రకరకాల వేష ధారణలతో డోలు విన్యాసాలతో, డప్పుల దరువులతో,కన్నుల పండుగగా నిమజ్జన కార్యక్రమం జరిగింది. అంతకుముందు వినాయకుడి లడ్డు వేలం పాటలో అత్యధిక ధరకు ఒక లక్షా పదకొండు వేల రూపాయలకు(1,11,000) గ్రామానికి చెందిన చెరుకు పర్వతాలు కైవసం



చేసుకున్నారు.చిన్న లడ్డూను చెరుకు వెంకటేష్ ముప్పైఏడు వేల రూపాయలకు (37,000) కైవసం చేసుకున్నారు.ఈ నిమజ్జన కార్యక్రమంలో కురుమ యాదవ సంఘం కుల పెద్దలు యూత్ సభ్యులు గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలు



**నిజామాబాద్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి 111వ జయంతి సందర్భంగా ఆదివారం శ్రీ మహాలక్ష్మి పద్మశాలి సంఘం తర్ప 46 ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుజ్జేటి వెంకట నర్సయ్య,బత్తుల అశోక్ కుమార్,చాట్ల రవీందర్,గజ్జల నాగేశ్వరరావు,అప్పన్న గారి వెంకటేశం,బిసు రామలింగం,తాటిపాముల శ్యామ్,గుజ్జేటి లక్ష్మణ్,జల్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి రాష్ట్ర కార్యదర్శి గా దొండి స్వర్ణలత....

**నిజామాబాద్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** ఆదివారం తెలంగాణ జాగృతి రాష్ట్ర కమిటీనీ ప్రకటించారు.ఇందులో నిజామాబాద్ నగరానికి చెందిన దొండి స్వర్ణలత ను తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు.స్వర్ణలత మాట్లాడుతూ....తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గంలో పదవి బాధ్యతలు అప్పగించినందుకు కవితక్కకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న పురస్కారం ప్రకటించాలి

- ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్



**నిజామాబాద్, సెప్టెంబర్ 27, నేటి శుభోదయ :** స్వాతంత్ర్య సమరయోధుడు,మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఆర్మూర్ పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి,చేనేత కార్మికుల హక్కుల కోసం,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగాలు,పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మంత్రి పదవికి రాజీనామా (1969) కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మంత్రిగా ఉన్న సమయంలో,1969 తొలిదశ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసింది.విద్యార్థులు,యువత ప్రాణాలర్పిస్తున్న వేళ.. తెలంగాణ ఆకాంక్షకు మద్దతుగా తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మొదటి నాయకుడు ఆయనే.అలాగే బాపూజీ కేవలం తెలంగాణ ఉద్యమకారుడే కాదు,1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కూడా ఆయన పోరాడారు.దేశంలో వెనుకబడిన కులాల (బి సి) స్థితిగతులపై అధ్యయనం చేయడానికి నెహ్రూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'కాకా కాలేల్కర్' కమిటీకి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీసీల సమస్యలను నివేదించారు.జాతీయ బీసీ కమిషన్ ఏర్పాటు కోసం ఇందిరా గాంధీతో చర్చలు జరిపి హామీ పొందారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోనే లహరి రఘు,కౌన్సిలర్లు నాగేంద్ర,శాల ప్రసాద్,విజయ్ అగర్వాల్,పద్మశాలి పట్టణ తర్పాలు అంబటి కృష్ణ,అనంతరావు చిట్ల యగ్నేష్,రుద్ర రాజేశ్వర్,ఆడెపు ప్రభాకర్,ఆత్మచరణ్,సదమస్తుల గణపతి,బండి రాజు,నాయకులు గణేష్,భాస్కర్,గుద్దేటి రమేష్,అంబల శీను,సైబ సుధాకర్,పట్వారి తులసి కుమార్,భగవాన్ దాస్,ఫౌండేషన్ సభ్యులు సురేష్,దినేష్,గుజరాతి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620